నవతెలంగాణ

మెదక్

1

శనివారం | 14 డిసెంబర్ 2024 | www.navatelangana.com

సీసీఐ కొనుగోల కేంద్రాల తనిఖీ



నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని మేళసంగం గ్రామ సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలను శుక్రవారం నాడు సీసీఐ ఓఎస్డి అమర్నాథ్ రెడ్డి, వరంగల్ జీఎం అర్జున్ దావెలు తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా సీసీఐకి పత్తిని తీసుకవచ్చే రైతులకు ఇబ్బదులు లేకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రస్తుతం పత్తిలో క్వాలిటీ తగ్గిందని, అందుకు క్వింటాల్‌కు రూ.50తగ్గించి రూ.7451కి కొనుగోలు చేయాలని సూచించారు. వారి వెంట రాయికోడ్ ఏఎంసీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి, సీసీఐ సీవో వరుణ్ రఘువిర్, సిబ్బంది తేజ సంతోష్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ వ్యక్తిగత కార్యదర్శిగా నాగేందర్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ ఎమ్మెల్యే, మాజీ సీఎం కేసీఆర్‌కు (పీఎస్) వ్యక్తిగత కార్యదర్శిగా టి. నాగేందర్ రెడ్డి గురువారం రాత్రి నియామకమయ్యారని ములుగు ఏడీఏ అనిల్ కూమార్ తెలిపారు. మర్కుక్ మండల వ్యవసాయ అధికారిగా పనిచేసిన నాగేందర్ రెడ్డి కేసీఆర్ వ్యక్తిగత కార్యదర్శిగా నియామకం కావడంతో మండలంలోని రైతులు, పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మర్కుక్ వ్యవసాయాదికారిగా కామారెడ్డిలో పనిచేసిన పవన్ మర్కుక్ ఏవోగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నాగేందర్ రెడ్డి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌తో మర్యాదపూర్వకంగా కలిశారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు పిలుపు



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

రాష్ట్ర 4వ మహాసభలు జనవరి నెలలో 25-28 వరకు సంగారెడ్డిలో జరుగుతున్నాయని, ఈ మహాసభలను పార్టీ సభ్యులు, శ్రేయోభిలాసులు, కార్మికులు అన్నీ వర్గాల ప్రజలు సహయ, సహకారాలు అందించి జయప్రదం చేయాలనిసీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు కోరారు. శుక్రవారం పార్టీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహసభలు మొట్ట మొదటి సారిగా సంగారెడ్డిలో జనవరి 25-28 వరకు జరుగుతున్నాయి. ఈ మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి, ప్రజలు, రైతాంగం, కార్మికులు, విద్యార్థి, యువజన, మహిళ ల స్థితిగతులపై చర్చ జరిగిపి రాబోవు కాలంలో ప్రజా పోరాటలు రూపకల్పన చేసి వాటి అనుగుణంగా పార్టీ పని చేస్తుంది. ఈ మహసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు హాజరవుతారు. 25న బహిరంగ సభ జరగుతుంది. ఈ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లా రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సంద బోయిన ఎల్లయ్య, జి.భాస్కర్ జిల్లా కమిటీ సభ్యులు కొంగర వెంకట్ మావో, ఆలెటి యాదగిరి, బద్ది పడిగే కృష్ణా రెడ్డి, చొప్పరి రవి కుమార్, అమ్ముల బాల నరసయ్య, బండ కింది అరుణ్ కుమార్, తాడురి రవీందర్, తిప్పరపు శ్రీను, సింగిరెడ్డి నవీన, జలిగాపు శిరీష దాసరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో గ్రూప్ 2 పరీక్ష జరిగేలా చూడాలి

ఓఎంఆర్ పద్దతిలో పరీక్ష నిర్వహణ
జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రశాంత వాతావరణంలో గ్రూప్ 2 పరీక్ష జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ఈ నెల 15, 16 తేదీల్లో జరగనున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ -2 పరీక్షలను సాఫీగా జరిగేలా అందరూ సమిష్టిగా కృషిచేసి ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పరీక్షలను నిర్వహించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లాలో 15218 మంది అభ్యర్థులు టీజీపీఎస్సీ గ్రూప్2 పరీక్ష రాస్తున్నారని 8 రూట్లలో వీరి కోసం 41 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పిడబ్ల్యుడి అభ్యర్థుల కోసం ప్రత్యేక వీల్ చైర్స్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పరీక్షల నిర్వహణ జరగాలన్నారు. రెండు రోజులపాటు ఈ పరీక్షలు జరుగుతాయని తెలిపారు.అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8:30 గంటల వరకు మధ్యాహ్నం పరీక్ష కోసం 1.30 గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. నిర్దేశించిన సమయం తర్వాత పరీక్షా సమయానికి గంట ముందే గేట్లు మూసివేయునట్లు తెలిపారు. ఆ తర్వాత అభ్యర్థులెవరిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడదన్నారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ సూచనలు పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు.అభ్యర్థుల కోసం తగినన్ని ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని టిఎస్ఆర్టిసి ఆర్ఎంకు , పరీక్షా కేంద్రాల వద్ద ఏఎన్ఎం, మందులు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారినికి, పరీక్షా కేంద్రాల వద్ద తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు

.రేవంత్ రెడ్డి చెప్పేది ఎక్కువ చేసేది తక్కువ

సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

రేవంత్ రెడ్డి చెప్పుడు ఎక్కువ చేసుడు తక్కువ అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ పక్కన సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల రిలే నిరహార దీక్షలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పు సీఎం రేవంత్ రెడ్డిది శిక్ష మాత్రం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు అనుభవిస్తున్నారని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి అడ్డుగోలు హామీలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని అన్నారు. 2023 సెప్టెంబర్13న వరంగల్‌లో నిర్వహించిన దీక్షా శిబిరానికి అప్పటి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి హాజరై మద్దతు తెలపడంతో పాటు, తాము అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాదైనా సమగ్ర శిక్ష అభియాన్ సమస్యలు పరిష్కరించడం లేదని మండిపడ్డారు. ఐక్యంతో రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే ప్రభుత్వం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రోడ్డున పడేసారని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, వారికి ఇచ్చిన హామీలు అమలు చేసేంత వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ విజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, కంది మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఎర్రోళ్ల చిన్న, శ్రవణ్ రెడ్డి, విఠల్, జీవ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని రకాల విధులు తెలిసి ఉండాలి

వజ్ర వాహనం సేవలను వినియోగించకోవాలి
జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రముఖుల సెక్యూరిటీకి సంబంధించి అన్నిరకాల విధులు తెలిసి ఉండాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా ఎఆర్ హెడ్ క్వార్టర్స్ నందు కొత్తగా నియామకమైన ఎఆర్ సిబ్బందితో బాంబ్ డిస్పోజల్ టీంను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాంబ్ డిస్పోజల్ టీం నందు విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని రకాల సెక్యూరిటీ విధుల గురించి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, సిబ్బంది ప్రతి ఒక్కరూ అన్ని రకాల విధుల గురించి తెలుసుకొని ఉండాలన్నారు. వివిపి ఎలాంటి కార్యకలాపాలను చేయాలన్నా ముందస్తుగా బాంబ్ డిస్పోజల్ టీం వివిపి వెళ్ళే మార్గాన్ని, ప్రసంగించాల్సిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతనే వివిపి కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని, అంతటి ప్రాధాన్యత కలిగిన విధులు నిర్వహించే బి.డి టీం సిబ్బంది అన్ని రకాల భద్రతపరమైన విధులను గురించి తెలుసుకోవలసిన అవసరం ఎంతగానో ఉందన్నారు. వివిపి వద్దకు వెళ్ళే ప్రతి వ్యక్తిని ఏవిధంగా చెక్ చేయాలని, చెక్కింగ్‌కు వినియోగించే పరికరాల గురించి క్షుప్తంగా వివరించడం జరుగతుందన్నారు. అదేవిధంగా వజ్ర వాహనాన్ని ఎలాంటి సందర్భాలలో వినియోగించాలి, వజ్ర వాహణాన్ని ఉపయోగించి స్మోక్ గ్రనేట్స్, రబ్బరు బుల్లెట్స్ ఏ విధంగా ఫైర్ చేయాలని ఎస్పీ స్వయంగా ఫైర్ చేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు రామరావ్, రాజశేఖర్ రెడ్డి, డానియోల్, ఆర్ఎస్ఐ మురళిదర్, ట్రైనర్ నారాయణ్ రావ్ బాంబ్ డిస్పోజల్ టీం సిబ్బంది తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన వైస్ చైర్మన్


నవతెలంగాణ-మెదక్ డెస్క్



తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో నూతన సిసి రోడ్డు పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ వార్డు వార్డులో ఉన్న వాటర్ ట్యాంక్ రోడ్డు నుండి బుడ్డ శ్యామల ఇంటి వరకు సిసి రోడ్డు పనులు చేపట్టామని తెలిపారు.ఈ సీసీ రోడ్డు పనులను,నాణ్యత ప్రతిష్టంగా ఉండాలని కాంట్రాక్టర్‌కు సూచించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెర్ల రవీంద్ర గుప్తా,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోండి

- అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ విద్యార్థులకు గీతం ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు సూచన





నవతెలంగాణ-పటాన్‌చెరు

అభిరుచికి తగ్గ కోర్సులను ఎంపిక చేసుకుని, అందులో రాణించి, భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ విద్యార్థులకు గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు సూచించారు. అవినాష్ కళాశాల కూకట్ పల్లి, ఎల్.బీ.నగర్, హయత్ నగర్, సికింద్రాబాద్ శాఖలకు చెందిన దాదాపు 750 మంది విద్యార్థుల బృందం శుక్రవారం గీతం హైదరాబాద్ ప్రాంగణాన్ని సందర్శించింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో గీతం ప్రోవీసీ అవినాష్ విద్యార్థులను స్వాగతించి, ఈ ప్రతిష్టాత్మక విద్యా సంస్థకు చెందిన అన్ని అంశాలను స్వయంగా పరిశీలించి కూలంకషంగా తెలుసుకోవాలని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా బీ-స్కూల్ గురించి లోతైన అవగాహన కల్పించడమే గాక, అక్కడున్న బ్లూమ్ బెర్గ్ వంటి అత్యాధునిక మౌలిక సదుపాయాల గురించి వివరించారు. అవినాష్ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆమె ఆకట్టుకునే జవాబులిచ్చి వారిని ఉత్సాహపరిచారు. గీతం బీ-స్కూల్ ఎంబీ ఏ చివరి సంవత్సరం విద్యార్థులతో అవినాష్ బృందం ముఖాముఖి సమావేశమై, వివిధ కెరీర్ ఎంపికలు, భవిష్యత్తు అవకాశాల గురించి ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించారు. ఆ తరువాత, కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ కె. మమత వారితో సమావేశమై, ప్రాంగణ నియామకాలు, దానికి సన్నాహకంగా గీతంలో ఇచ్చే శిక్షణ, దానిని విజయవంతంగా పూర్తిచేసుకుని వివిధ కంపెనీలకు ఎంపికైన వారు, పొందుతున్న జీతభత్యాల వివరాలను తెలిపారు. 6ఆద్యంతం ఉత్సాహభరితంగా జరిగిన గీతం సందర్శన, ముఖాముఖి చర్చలు, స్వయంగా పరిశీలించే వెసులుబాటు వంటివి అవినాష్ విద్యార్థులకు విస్తృతమైన అవగాహనను ఏర్పరచడమే గాక, మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవడానికి తోడ్పడింది. దీనికి అదనంగా గీతంలోని బ్లూమ్ బెర్గ్ వంటి అత్యాధునిక ప్రమాణాలతో ఏర్పాటు చేసిన పలు ప్రయోగశాలలు, ఆకట్టుకునే ఇండోర్, అవుట్ డోర్ క్రీడా సదుపాయాలు అవినాష్ విద్యార్థుల ఆసక్తిని రెట్టింపు చేశాయి. పసందైన విందుతో ముగిసిన ఈ పర్యటన, పలువురు అధ్యాపకులు, విద్యార్థులతో ముఖాముఖి చర్చించడంతో పాటు వారితో పరిచయాలు ఏర్పరచుకోవడానికి వీలు కల్పించింది.

ఘనంగా కాట జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-పటాన్‌చెరు

కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు శుకక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీలు, మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ వేడుకల్లో పాల్గొని కాటా శ్రీనివాస్ గౌడ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు రక్తదాన శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాటా శ్రీనివాస్ నియోజకవర్గ నాయకలు, కార్యకర్తల్లో గుండెల్లో ఎప్పుడూ ఉంటారన్నారు. అధికారంలో లేకున్నా పది సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ జెండాను మోస్తూ, పార్టీ కార్యకర్తలను కాపాడుకున్న గొప్ప నాయకుడని కొనియాడారు. ఇప్పటికైనా అధిష్టానం గుర్తించి నామినేటెడ్ పదవులను ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, కౌన్సిలర్ శశిధర్ రెడ్డి మున్నా, శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్ గౌడ్, చంద్రారెడ్డి, మహేష్ గౌడ్, నర్సింగరావు, శోభ, జయమ్మ, కాంగ్రెస్ కార్యకర్తలు, కాటా శ్రీనివాస్ అభిమానులు పాల్గొన్నారు.

బొల్లారంలో కాట జన్మదిన వేడుకలు..



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాటా శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు బొల్లారం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కాట శ్రీనివాస్ గౌడ్ జన్మదిన పురస్కరించు కుని పట్టణంలో భారీ ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. డిజైర్ సొసైటీలోని ఆనాద పిల్లల మధ్య కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. గాంధీ విగ్రహం వద్ద బాణాసంచా కాల్చి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కాట శ్రీనివాస్ ఆయురా రోగ్యాలతో పది కాలాల పాటు ప్రజా సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, యువ నాయకుడు అబ్దుల్ బషీర్, విఠలా చార్య, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చందాద్రారెడ్డి ఆధ్వర్యంలో...



పటాన్ చెరువు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాటా శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి పాలొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి కాటా శ్రీనివాస్ గౌడ్‌కు జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. ప్రజా సేవలో పది కాలాలపాటు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కౌన్సిలర్లు గోపాల మ్మ, చంద్రయ్య మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, పార్టీ నాయకులు సంపత్ రెడ్డి, విట్టల్ చారీ, పాండు, రాజు, యువజన నాయకులు బషీర్, ఇమ్రాన్, ప్రవీణ్, ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులందరికి రుణమాఫీ చేయాలి

- ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి
- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం



నవతెలంగాణ-జహీరాబాద్

రైతులందరికీ రుణమాఫీ చేసి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా ఏడాది పాలన సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు, గత ప్రభుత్వం లక్ష రుణమాఫీ అంటే కాంగ్రెస్ పార్టీ 2లక్షల రుణమాఫీ,గత ప్రభుత్వం రైతు బంధు ఏడాదికి ఎకరాకు 10 వేలు ఇవ్వగా కాంగ్రెస్ పార్టీ ఎకరాకు ఏడాదికి 15 వేలు అని ప్రకటించి రైతులను నమ్మించి ఓట్లు వేయించుకొని గెలిచి అధికారంలోకి వచ్చాక రైతుల పట్ల చిన్న చూపు చూడటం సరైంది కాదన్నారు. దేశానికి అన్నం పెట్టేది రైతాన్న 80% మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి కష్టపడి పంటలు పండిస్తారు రైతు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది అలాంటి రైతులందరికీ రూ 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులకు పూర్తి రుణమాఫీ నేటికి చేయలేదు, 60 వేల కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉండగా అది నేటికి పూర్తి కాలేదన్నారు. 2లక్షల వరకే రుణమాఫీ ఎక్కువ ఉంటే అది రైతులు కట్టాలి అని అంటే 2లక్షల పైన ఉన్న రైతులు డబ్బులు చెల్లించి ఎదురు చూపులు చూస్తున్నారు .ఇది ప్రభుత్వానికి మంచిది కాదు రైతు కంట నీరు రాష్ట్రానికి మంచిది కాదు ప్రభుత్వానికి మంచిది కాదు,మరియు రైతు భరోసా నేటికి లేదు ఇప్పటికి రెండు సార్లు వచ్చేదన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం హామీలన్నీ నెరవేర్చాలని వెంటనే రైతులందరికీ రుణమాఫీ చేసి,రైతు భరోసా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జి.నర్సింలు, యస్.గోపాల్,పాల్గొన్నారు.

కార్మిక హక్కుల కోసం ఉద్యమించాలి

కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి
సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్



నవతెలంగాణ-సంగారెడ్డి : కార్మిక హక్కుల కోసం ఉద్యమించాలనీ, కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జె. మల్లికార్జున్ మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్ తెచ్చారన్నారు. వీటితో కార్మిక వర్గానికి ప్రమాదకరమన్నారు. తమ వేతనాల కోసం హక్కుల కోసం పోరాడకుండా కార్మిక వర్గాన్ని బానిసలోకి నెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తమ హక్కుల కోసం దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఐక్యంగా నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కోసం మరో విరోచిత పోరాటం తప్పదన్నారు. వేతనాలు పెంచకుండా సౌకర్యాలు కల్పించకుండా కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీల మేరకు వేతనాలు పెంచాలని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యద`ర్శులు బి. మల్లేష్, జి. సాయిలు, నాయకులు కే. రాజయ్య, పాండురంగారెడ్డి, ప్రవీణ్, మహిపాల్, సురేష్, బాబురావు, నర్సింలు, మల్లేష్, రమేష్, శ్రీనివాస్, మంగ, వరలక్ష్మి, యశోద, ప్రశాంతి, గంగా, సంగీత తదితరులు పాల్గొన్నారు.

నూతన పాంట్ల ఏర్పాటుతో చెరువులకు మహార్దశ..

రూ.1100 కోట్ల అంచనా వ్యయంతో..7 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు.. త్వరలో పనుల ప్రారంభం..




సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్

నవతెలంగాణ-పటాన్‌చెరు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమృత్ 2.0 పథకంలో భాగంగా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఏడు చెరువుల పరిధిలో 1100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 7 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్‌చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి ఎస్టిపి విభాగం అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఎస్టిపి ప్లాంట్ల ఏర్పాట్లపై సమగ్ర నివేదికను ఎమ్మెల్యేకు అందించారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో బిఓటి పద్ధతిలో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని తిమ్మక్క చెరువు, మేళ్ల చెరువు, ఉసికే బావి, ఇక్రిసాట్, గండిగూడెం, బచ్చు గూడెం, అమీన్పూర్ పరిధిలోని చెరువుల సమీపంలో సీవేరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు 1100 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ఎందుకు అనుగుణంగా ప్లాంట్ల ఏర్పాటుకు భూ కేటాయింపులు జరపాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్, స్థానిక రెవెన్యూ అధికారులకు సంబంధిత శాఖ అధికారులు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్లాంట్ల పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 25 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 35 శాతం, 40% సంభందిత కాంట్రాక్టర్‌కు బిఓటి పద్ధతిలో నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్‌చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకనుగుణంగా చెరువులు, కాలువలను మరీగ్ నీరు, కాలుష్యం బారి నుంచి సంరక్షించుకోవడంలో ప్లాంట్ల ఏర్పాటు కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి వెంటనే భూములు కేటాయించాలని తహశీల్దార్‌లను ఆదేశించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, జలమండలి డిజిఎంలు బాబు, దీపాలి, శ్రీనివాసరావు, తహసిల్దార్లు రంగారావు, రాధా, సంగ్రామ్, బిక్షపతి, గంగా భవాని, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు
తిరుపతి రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

తెలంగాణ సమగ్ర ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు, కాంట్రాక్టు ఉద్యోగుల రిజర్వేషన్ కొరకు, సమస్యల పరిష్కారం కొరకు నిరవధిక సమ్మెలో మొదటిరోజు సమ్మె మొదలు పెట్టి, జిల్లా కలెక్టరేట్ ముందు ప్రభుత్వానికి మోకాళ్లపై నిరసన తెలిపారు.టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. చాలి చాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నారు. గత ఏడాది దీక్షలు చేసిన సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి దీక్ష శిబిరానికి వచ్చి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చి ఏడాది పూర్తయినా హామీని పరిష్కరించలేదన్నారు. న్యాయమైన డిమాండ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మెకు దిగామన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించని యెడల సమ్మెను ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమానికి టీపీటీఫ్ రాష్ట్ర నాయకులు తిరుపతి రెడ్డి, టీపీటీఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి సంఘం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని గవర్నమెంట్ దగ్గర మీ ప్రతిపాదనను పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జాలిగాం బాలకిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి డ్యాగ నవీన్ కుమార్, రాష్ట్ర నాయకులు ఎం.సురేందర్, కృష్ణవేణి కోశాధికారి సొప్పరి కరుణాకర్, మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, జిల్లా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

2

సంగారెడ్డి

శనివారం | 14 డిసెంబర్ 2024 | www.navatelangana.com

ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

నవతెలంగాణ జహీరాబాద్



సర్వ శిక్ష అభియాన్ నందు వివిధ రూపాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులకు గతంలో పిసిసి అధ్యక్షునిగా రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంఆర్సి భవనాలకు తాళాలు వేసి తమ నిరసనలు వ్యక్తం చేశారు. కాంట్రాక్టు కార్మికులుగా గత ప్రభుత్వ హాయంలో రెగ్యులర్ చేయాలని ఆందోళన చేపడితే రేవంత్ రెడ్డి ధర్నా శిబిరానికి వచ్చి చాయ్ తాగినంత సేపటిలో మీ అందరికీ రెగ్యులర్ చేసే జీవో విడుదల కావచ్చని, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తక్షణమే అందరిని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సర్వ శిక్ష అభియాన్ కేజీబీవీ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో తమ సేవలను అందిస్తూ వస్తున్నారు. తమకు కాంగ్రెస్ పార్టీ హాయంలో న్యాయం జరుగుతుందని ఆశించామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తక్షణమే సర్వ శిక్ష అభియాన్ కేజీబీవీ ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేస్తూ జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగేంత వరకు తమ ఉద్యమం ఆగదన్నారు.

వివిధ పార్టీల నాయకులతో ఎంపీడీవో సమావేశం

నవతెలంగాణ-కొండాపూర్



జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా వివిధ పార్టీల నాయకులతో ఎంపీడీవో టి.శ్రీనివాస్ శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ జాబితాను విడుదల చేసినట్టు తెలిపారు. గ్రామ పంచాయతీలో వివరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పోలింగ్ స్టేషన్ల ఫైనల్ వివరాలను 15వ తేదీన ప్రకటిస్తామని చెప్పారు. ఓటర్ లిస్టును సైతం అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ మర్రి ప్రదీప్, సూపరింటెండెంట్ రత్నమాల, సీపీఐ(ఎం) మండల అధ్యక్షులు కే.రాజయ్య, బీజేపీ జిల్లా కార్యదర్శి అమృధి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ వరం

నవతెలంగాణ-జహీరాబాద్



ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని మాజీ టీజీఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. జహీరాబాద్ శాంతినగర్‌కు చెందిన మొహమ్మద్ అఖిల్‌కి అనారోగ్య రీత్యా ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.50 వేల చెక్కును శుక్రవారం అందించారు. త్వరగా కోలుకొని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో గడపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బాధితులు మంత్రి దామోదర రాజనర్సింహకు మహమ్మద్ తన్వీర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

కెఎస్‌జి. జన్మదినం సందర్భంగా యువకుల రక్తదానం

నవతెలంగాణ-జిన్నారం



పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ జన్మదిన సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించి రక్తదాన కార్యక్రమాలు చేపట్టారు. జిన్నారం యువజన కాంగ్రెస్ నాయకులు యనగండ్ల నరేందర్, ఎర్రవల్లి ప్రవీణ్, రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్ గుమ్మడిదల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు, బీరంగూడ ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, అమీన్పూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, ఉమ్మడి జిన్నారం మండలం మాజీ ఉపాధ్యక్షులు మద్ది వీరా రెడ్డి, నాయకులు విష్ణుమూర్తి, శ్రీశైలం, సదానందం, కోటేష్ గౌడ్, గోకర్ వెంకటేష్, పల్నాటి భాస్కర్ రాములు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

హలో కురుమ.. చలో కోకాపేట్

- దొడ్డి కొమురయ్య భవన ప్రారంభోత్సవం

నవతెలంగాణ-చౌటకూర్



ఉమ్మడి పుల్కల్ మండలంలోని కురుమ సంఘం నాయకులు కోకాపేటలో జరగబోయే దొడ్డి కొమురయ్య కురుమల ఆత్మ గౌరవ భవన ప్రారంభోత్సవానికి హాజరుకావాలని రవీందర్ తెలిపారు. ఉమ్మడి పుల్కల్ మండలం నుండి కురుమ సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కోకాపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య, హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఏగ్గే మల్లేశం చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది.కావున పుల్కల్ మండలంలోని కురుమ కులస్తులు, నాయకులు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. కురుమ సంఘం పుల్కల్ మండలం అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు రాజు, కురుమ సంఘం యూత్ అధ్యక్షులు రవీందర్, పుల్కల్ సర్పంచ్ శ్రవణ్ కుమార్, వివిధ గ్రామాల కురుమ సంఘం అధ్యక్షులు రమేష్, మల్లేశం, లక్ష్మి నారాయణ, నాగేష్, నర్సింలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

17న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 17న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ఆడిటోరియం హాల్ నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, అధికారి కె.లలిత కుమారి తెలిపారు. జిల్లా మహిళా, శిశు, వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ, సంగారెడ్డి జిల్లా అద్వర్యంలో ఆడిటోరియం హాల్, కలెక్టర్ కార్యాలయము, ఉదయం 10:00 గం.లకు జిల్లా స్థాయి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 19న అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడలలో మొదటి రెండవ స్థాయిలో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతి ప్రధానము చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని దివ్యాంగుల సంఘాల సభ్యులు దివ్యాంగుల కొరకు పని చేయుచున్న స్వచ్చంద సంస్థలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

చెత్త బుట్టలను సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్

నవతెలంగాణ-సదాశివపేట



పట్టణంలోని 16వ వార్డ్ గొల్లకేరిలోని పద్మశాలి భవన్ ఆవరణలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ఆధ్వర్యంలో తడి చెత్త, పొడి చెత్త బుట్టలు వార్డులోని ప్రజలందరికీ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తబుట్టలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరువేరు డబ్బాలో వేసి మున్సిపల్ కార్మికులకు ప్రజలు సహకరించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లకు సర్వే సంబంధించి అర్హులందరూ నమోదు చేసుకోవాలని వార్డు ప్రజలందరికీ సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ నర్సింలు, అఫ్జల్, ఆర్ పి రమాదేవి, కొత్త గొల్ల సోమశేఖర్, సున్నం రాములు, గుణాల ప్రవీణ, డాకూరి అశోక్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, నాయుడు స్వామి, చంద్రయ్య, కుమ్మరి సురేష్, కుమ్మరి శివయ్య, నరసింహులు, ఎజాజ్, కలీం తదితరులు పాల్గొన్నారు.

హరీష్ రావును కలిసిన మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండల మాజీ జెడ్పీటీసీ సభ్యులు స్వప్న భాస్కర్ తన జన్మదిన శుభసందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును హైదరాబాద్‌లోని హరీశ్‌రావు నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాజీ జెడ్పీటీసీ స్వప్నభాస్కర్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలోని పలు విషయాల గురించి చర్చించారు.

గొల్లపల్లిలో అయ్యప్ప మహా పడిపూజ

నవతెలంగాణ-కొండాపూర్

అయ్యప్ప మహా పడిపూజ గొల్లపల్లిలో వైభవంగా జరిగింది. శుక్రవారం కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లిలో గంట స్వామి నగేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన అయ్యప్ప పడి పూజను ప్రకాష్ గురుస్వామి గంగాధర్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పకు ప్రత్యేక పూజలు పడిపూజోత్సవానికి జరిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, పార్టీ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు మల్లేశం, నాయకులు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

దత్తగిరి ఆశ్రమంలో దత్త జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని దత్తగిరి ఆశ్రమంలో శుక్రవారం దత్త జయంతి ఉత్సవాల్లో భాగంగా దత్త యజ్ఞ పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి సుప్రభాత సేవలు, నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆశ్రమంలో చేపట్టిన యజ్ఞ కార్యక్రమంలో కర్ణాటకతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆశ్రమంలో ఇరవై ఒక్క యజ్ఞం గుండాలను ఏర్పాటు చేశారు. ఈ యజ్ఞ గుండాలలో ఒక్కో యజ్ఞ గుండానికి దంపతులు పాల్గొన్నారు. ఆశ్రమ బేటాధిపతి అవధూత గిరి మహారాజ్, డాక్టర్ సిద్దేశ్వర నంద స్వామి మాట్లాడుతూ లోక కళ్యాణార్థమే ప్రతి సంవత్సరం యజ్ఞం ఉండాలను నిర్వహిస్తామన్నారు. దత్త జయంతి ఉత్సవాలను మూడు రోజులపాటు నిర్వహించబడుతుందన్నారు. ఆశ్రమానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఆశ్రమ ఆవరణలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

- మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం సర్వేను పారదర్శకంగా రాష్ట్ర హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వి పి గౌతమ్ , జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. నిరుపేదలైన మహిళలను అందజేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల వారు స్పష్టం చేశారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని చాకలిబస్తీ ,శివాజీ నగర్, మంజీరా నగర్ కాలనీలలో వారు పర్యటించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను , మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. వారు స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వి పి గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ గృహ ప్రణాళికలలో నిజమైన లబ్ధిదారులను నిర్ధారించడమే ఈ పర్యటన ఉద్దేశమన్నారు. దరఖాస్తుదారుల నివాస ప్రాంతాలను సందర్శించి వారి ఆర్థిక స్థితి ,కుటుంబ పరిస్థితులు వంటి వివరాలు నేరుగా అడిగి తెలుసుకున్నారు . ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఇళ్ల కోసం దరఖాస్తు చేసిన వారు తమ సమస్యలను నేరుగా ఉన్నతాధికారులకు చెప్పే అవకాశం లభించిందని అన్నారు . ప్రభుత్వం అందిస్తున్న పథకాలు లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపాలిటీ పరిధిలో వార్డు అధికారిని, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శిని సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రైనీ కలెక్టర్ మనోజ్ , గృహనిర్మాణ సంస్థ జిల్లా మేనేజర్ పుష్ప లత, తహసీల్దార్ దేవదాస్ , గృహనిర్మాణ సంస్థ డీఈలు, ఏఈలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సెయింట్ పీటర్స్ పాఠశాలలో విద్యార్థుల సదస్సు

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డిలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో విద్యార్థుల సృజనాత్మకత సదస్సు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఎంతో చక్కగా అద్భుతంగా వివిధ రకాలైన అందమైన చిత్రాలతో కనువిందు చేసే ప్రాజెక్టులను తయారుచేసి ప్రదర్శించారు. ఆంథోనీస్ విద్యాసంస్థల చైర్మన్ ఈదర ఆంథోనీ రెడ్డి పిల్లలను, తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ "విద్యార్థులు తమ మనసులోని భావాలను చక్కగా వ్యక్తం చేయడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, వారిలోని సృజనాత్మకతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు పిల్లలు చేసిన చక్కని ప్రాజెక్టులు, పిల్లలు చేసిన డ్యాన్సులు చూసి హర్షధ్వానాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ అడ్వైజర్ రూబెన్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ , ప్రిన్సిపాల్ రవికుమార్ రెడ్డి, లీడ్ అకాడమిక్ ఎక్సలెంట్ మేనేజర్ వరలక్ష్మి, ముని పాఠశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- రూ.2.08కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పటాన్‌చెరు



పేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేశారు.నియోజకవర్గ పరిధిలోని జిన్నారం, గుమ్మడిదల, పటాన్చెరు, రామచంద్రాపురం రెవెన్యూ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలు, వార్డులు, డివిజన్లకు సంబంధించిన 208 మంది కి వివిధ పథకాల ద్వారా మంజూరైన రూ.2.08 కోట్ల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జీఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అతి త్వరలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కాబోతోందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో పథకం కొనసాగుతుందని తెలిపారు. పటాన్‌చెరు, రామచంద్రాపురం కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్‌లు, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు, ఆయా మండలాల తహసిల్దార్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సోమిరెడ్డి, పరమేశ్ యాదవ్, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న రెండు పడక గదుల ఇండ్లు స్థానికులకు కేటాయించాలి

- బల్దియా పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరచాలి
- బల్దియా కమిషనర్‌కు ఎమ్మెల్యే జీఎంఆర్ వినతి

నవతెలంగాణ-పటాన్‌చెరు



నియోజకవర్గ పరిధిలో ఖాళీగా ఉన్న రెండు పడక గదుల ఇండ్లు స్థానికులకు కేటాయించాలని బల్దియా కమిషనంను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. మూడు డివిజన్ల పరిధిలో పారిశుద్ధ వ్యవస్థను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబరితికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్‌తో ఎమ్మెల్యే జీఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా.. పారిశ్రామికవాడగా పేరొందిన పటాన్‌చెరు పరిధిలో నిరుపేదలు అత్యధికంగా నివసిస్తున్నారని.. సొంత ఇల్లు లేక కిరాయిలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలలో నిర్మించిన 40 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఖాళీగా ఉన్న ఇళ్లను స్థానికులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో కొద్దిమంది లబ్ధిదారులకు మాత్రమే ఇళ్లను కేటాయించడం జరిగిందని, అర్హత కలిగిన లబ్ధిదారులు వేల సంఖ్యలో ఉన్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. భారతి నగర్, రామచంద్రాపురం, పటాన్చెరు డివిజన్ల పరిధిలో పారిశుద్ధ్య కార్మికుల కొరత మూలంగా శానిటేషన్ పూర్తి స్థాయిలో జరగడం లేదని తెలిపారు. చనిపోయిన కార్మికుల స్థానాల్లో నూతన కార్మికులను నియమించాలని, అర్హత లేకున్నా సూపర్వైజర్లుగా వ్యవహరిస్తున్న కార్మికులపై చర్యలు తీసుకోవాలని, సర్కిల్ పరిధిలో నూతన జెసిబిని ఏర్పాటు చేయాలని కోరారు. పేద ప్రజల అవసరాల కోసం నిర్మించిన మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ అధ్వానంగా తయారయిందని తెలిపారు. రహదారులపై నిర్మించిన టాయిలెట్ల నిర్వహణ గాలికి వదిలేశారని పేర్కొన్నారు. వీటన్నింటిపై క్షేత్రస్థాయిలో పర్యటించి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉపాధ్యాయుడి డిప్యూటేషన్‌ను రద్దు చేయాలి

- బూచినెల్లి గ్రామస్తుల విజ్ఞప్తి

నవతెలంగాణ జహీరాబాద్



జహీరాబాద్ మండలంలోని బూచి నల్లి పాఠశాలలో మ్యాథ్స్ ,ఫిజికల్ సైన్స్ బోధిస్తున్న ఉపాధ్యాయుని ఖాసింపూర్ పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపించడంతో తమ విద్యార్థుల భవిష్యత్తు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని బూచినెల్లి గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఇప్పటికే ఎంఈఓకు ఉపాధ్యాయుడి డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఉన్న బూచినెల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 177 మంది విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు. ఈ పాఠశాలలో మొత్తం ఐదుగురు ఉపాధ్యాయులు ఒకటి నుండి 5వ తరగతి వరకు బోధించేవారు అందులో నుంచి ఒక ఉపాధ్యాయుడిని కాసింపూర్ పాఠశాలకు బదిలీ చేయడంతో తమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ముఖ్యమైన సబ్జెక్ట్స్ అయిన మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్ నందు ఏ విధమైన పరిజ్ఞానం లేకపోవడంతో ఉన్నత చదువులు ఎలా చదవగలుగుతారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులను మెరుగుపరిచి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు చేపడుతున్నామని పదేపదే పలుకుతున్న తరుణంలో పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుని డిప్యూటేషన్‌పై తరలించడమేంటని ప్రశ్నిస్తున్నారు.

మా సార్‌ను మాకు పంపించండి

విద్యార్థుల మొర...

ఐదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు తమ పాఠశాలలో విద్యను బోధిస్తున్న గణితం ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిని బదిలీ చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. మా ఉపాధ్యాయుడిని మాకే పంపించాలని ఐదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు కృష్ణ, రాధిక, రాములు , నర్సింలు మొరపెట్టుకున్నారు.

మాకు లెక్కలు రావడం లేదు :అశ్విన్



లెక్కలు బోధించే సార్ రాకపోవడంతో తమకు లెక్కలు రావడం లేదని, మా సార్‌ను మాకే పంపించాలని పాఠశాలకు చెందిన విద్యార్థిని అశ్విన్ విజ్ఞప్తి చేశారు.

ఫిజికల్ సైన్స్ చెప్పడం లేదు : శ్రీనిధి



మాకు ఫిజికల్ సైన్స్ సార్ లేకపోవడంతో ఎవరు కూడా బోధించడం లేదని, మా సార్‌ను మాకే పంపించాలని విద్యార్థిని శ్రీనిధి విజ్ఞప్తి చేశారు.

వర్క్ అడ్జెస్ట్‌మెంట్‌లో భాగంగా డిప్యూటేషన్

బసవరాజు, ఎంఈఓ వివరణ

గ్రామస్తులు ఉపాధ్యాయుడి డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేసిన మాట వాస్తవమే. కానీ వర్క్ అడ్జెస్ట్‌మెంట్‌లో భాగంగా ఆ ఉపాధ్యాయుడిని కాసింపూర్ గ్రామానికి డిప్యూటేషన్‌పై తరలించడం జరిగిందన్నారు. నూతన ఉపాధ్యాయులు వస్తే వారిని డిప్యూటేషన్‌ని రద్దు చేసాము,

విద్యార్థులను సెల్ ఫోన్లుకు దూరంగా ఉంచే బాధ్యత తల్లిదండ్రులదే

ప్రిన్సిపాల్ రజిత

నవతెలంగాణ-జోగిపేట



విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచే బాధ్యత తల్లిదండ్రులపై ఎంతైనా ఉందని జోగిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె. రజిత అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సుమారుగా 70 మంది తల్లిదండ్రులు హాజరు అయ్యారు. ఈ సమావేశంలో అధ్యాపకులు, విద్యార్థులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. తల్లిదండ్రుల ప్రాధాన్యత, రాబోవు వార్షిక పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులను సన్నద్ధం చేయుట గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికలో తల్లిదండ్రుల, పాత్ర కూడా చాలా ముఖ్యమని, పిల్లల పట్ల చాలా శ్రద్ధ వహించి వారిని ఇంటి వద్ద ప్రతిరోజు చదువుకునే విధంగా చూడాలని కోరారు. ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులను కళాశాలకు వచ్చే విధంగా చూడాలని, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడాలని ఆడపిల్లలు సరిగ్గా తినకపోవడం వల్ల రక్తహీనత ఏర్పడుతుందని, పోషకాహార పదార్థాలను సరిగ్గా అందించాలని కోరారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం వల్ల చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, విట్టల్, అనిత, శ్రవణ్ కుమార్ గోవర్ధన్ రెడ్డి, నూనె శ్రీనివాస్, జీల మల్లేశం, రాజ్ కుమార్, జక్కుల మల్లేశం, పాల్గొన్నారు.

నల్తుర్‌లో క్రషర్ వద్దంటూ కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-జిన్నారం : జిన్నారం మండలం నల్తూరు గ్రామంలో క్రషను ఏర్పాటు చేయవద్దంటూ అనుమతులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ నల్తూరు గ్రామస్తులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, సంగారెడ్డి జిల్లా మైనింగ్ శాఖ అధికారులకు శుక్రవారం ప్రత్యేకంగా వినతి పత్రాలు సమర్పించారు. ఈ క్రమంలోనే నల్తూరు గ్రామంలో క్రషర్ ఏర్పాటైనట్లయితే తమ గ్రామస్తులు పడే ఇబ్బందులు పంట పొలాలకు సంబంధించి అవస్థలు పశు సంపదకు తీరని నష్టం ప్రజారోగ్యం దెబ్బ తినడం ఇల్లు బీటలు వాడడం లాంటి దుస్థితి ఎదురై అవకాశం ఉందంటూ వెంటనే ప్రజాభిప్రాయం మేరకు క్రషర్ ఏర్పాటును అనుమతులను రద్దు చేయాలని కోరుతూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి సమస్యను విన్నవించి తమ గోడు తెలియజేశామన్నారు. కాగా ఎమ్మెల్యే జీఎంఆర్ వెంటనే స్పందించి నల్తూరు గ్రామంలో క్రషర్ ఏర్పాటు చేసినట్లయితే గ్రామస్తులకు తీరని నష్టం జరుగుతుందని గ్రామస్తుల సమస్యను అర్థం చేసుకొని అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని సూచిస్తూ ఎమ్మెల్యే జీఎంఆర్ జిల్లా కలెక్టర్ మైనింగ్ అధికారులకు లేఖలు రాశారని గ్రామస్తులు తెలిపారు. సదరు లేఖలను గ్రామస్తులు శుక్రవారం కలెక్టర్‌కు అధికారులకు అందజేస్తూ తమ గోడును విన్నవించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనార్ధన్, నాయకులు రాజేష్ భీమావు పద్మారావు తదితరులు పాల్గొన్నారు.



జహీరాబాద్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



- జిల్లా ఎస్పీ రూపేష్ పోలీసుల పనితీరు బేష్
- గంజాయి వినియోగదారులను విక్రయదారులను వదలం

నవతెలంగాణ-జహీరాబాద్

జిల్లాలో మాటక ద్రవ్యాలను విక్రయించే వారిని వినియోగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి కేసులో పట్టుబడిన వారిపై పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో ఇప్పటికే చాలామందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారి సమాచారాన్ని ఇవ్వాలన్నారు. సమా చారం ఇచ్చిన వారి పేర్లను గోప్యం గా ఉంచుతామన్నారు. జిల్లాలో యువతను చైతన్యపరిచేందుకు పలు కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించుకున్నామన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్లో రికార్డుల నిర్వహణ పట్ల అధికారు లను ప్రశంసించారు. జిల్లాలో 430 మంది నూతన సిబ్బంది వస్తే జహీరాబాద్‌కు 24 మందిని కేటా యించడం జరిగిందన్నారు. జహీరా బాద్ పట్టణం పరిధి రోజురోజుకు పెరగడంతో పాటు జనాభా పెరుగు తుంది. ట్రాఫిక్ సమస్య కూడా వస్తుందన్నారు. వీటన్నింటిని అధిగ మించేందుకు రెండు మొబైల్ బైక్లను కూడా అందజేయడం జరిగిందని తెలిపారు. పోలీస్ స్టేషన్లో సిబ్బంది ఒక్కొక్కరితో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో చెట్లను నాటారు.ఈ సమావేశంలో డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సిఐ శివలింగం, హనుమంతు, ఎస్సై కాశీనాథ్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ చిన్నారులకు లంచ్ బాక్స్ బహుకరణ



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామంలో అంగన్వాడీ చిన్నారులకు చైర్స్, లంచ్ బాక్స్, చాక్లెట్స్, బిస్కెట్స్ శుక్రవారం పంపిణీ చేశారు. యుపిఎస్ పాలాట పాఠశాల ఉపాధ్యాయురాలు కవిత సిటీ పల్లి దాతతో సీడ్స్ సీఈవో అధికారి ప్రతాపరెడ్డి సౌజన్యంతో అంగన్వాడి టీచర్ సమంత ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నారులకు బహుకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు కవిత మాట్లాడారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు ఎంతో కొంత బహూకరించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం పాలాట పాఠశాల ఉపాధ్యాయురాలు కవితను అంగన్వాడి టీచర్ శాలువతో సన్మానించారు .చిట్టి చిట్టి మాటలతో ఇది నా కుర్చీ నా కుర్చీ అంటూ ఉంటే మనసు ఆహ్లాదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ చారి, ఇతర ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



నవతెలంగాణ-పాపన్నపేట

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ (టీజీ సిపిఎస్ఈ యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మంగ నరసింహులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో తాము అధికారంలోకి రాగానే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. దాని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలు ఏకవాక్య తీర్మానాన్ని ప్రవేశపెట్టాల్సిందిగా కోరారు. నూతన పెన్షన్ విధానం వల్ల ఎవరైనా అనుకోకుండా చనిపోతే ఏలాంటి బెన్ఫిట్స్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సహచర ఉపాధ్యాయులు చందాలు వేసుకుని కర్మకాండ జరపాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించాల్సిందిగా మంగనరసింహులు విజ్ఞప్తి చేశారు.

నేడు మెదక్, నర్సాపూర్‌లలో మంత్రి కొండ సురేఖ పర్యటన



నవతెలంగాణ-మెదక్/నర్సాపూర్

దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ శనివారం మెదక్, నర్సాపూర్ పట్టణాలలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిలు తెలిపారు. నర్సాపూర్‌లో అర్బన్ పార్కును మంత్రి కొండ సురేఖ పర్యటిస్తారన్నారు. అనంతరం హత్నూర మండలంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకొని వారితో కలిసి భోజనం చేస్తారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు నాయకులు, తరలిరావాలని ఆయన కోరారు.

స్థానిక సంస్థల సీట్లన్ని మావే

- కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-నిజాంపేట

రాబోయే స్థానిక సంస్థల సీట్లన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జోష్యం చెప్పారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి వద్ద పార్టీ నాయకులు మారుతి, సత్యనారాయణ రెడ్డి, నజీరుద్దిన్, మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మొత్తం సీట్లన్నీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేసిందని రైతు రుణమాఫీ, ఉచిత కరెంటు, 500 కే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం, లాంటి పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు చేరువైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తవమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వము డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎవరికి సరిగ్గా ఇవ్వలేదన్నారు. దళిత బంధు పథకము బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లింగం గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లౌడియా రామచందర్, సొమ్ము బాబు, మహమ్మద్ మసూద్, మధుసూదన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, బాజే రమేష్, బుసిరెడ్డి, రమావత్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఆర్‌డీఓ



నవతెలంగాణ-మెదక్

మెదక్ పట్టణంలో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించే పరీక్షా కేంద్రాలను ఆర్డిఓ రమాదేవి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్ష సమయం దగ్గర పడుతున్నందున మెదక్‌లో 11 పరీక్షా కేంద్రాలు సిద్ధం చేయడంలో భాగంగా పరిశీలించామని తెలిపారు. ఆర్డిఓ వెంట తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తునికి శ్రీ నల్ల పోచమ్మ హుండి ఆదాయం లెక్కింపు



నవతెలంగాణ-కౌడిపల్లి

మండల పరిధిలోని తునికి శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయం హుండీ ఆదాయం రూ.5,98,690 లు వచ్చినట్లు ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం వద్ద శుక్రవారం ఈవో రంగారావు ఆధ్వర్యంలో ఆలయ పూజారులు శివప్ప రాజేశ్వర్ విగ్నేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం 160 రోజులకు సంబంధించి అధికారులు, పోలీసులు, రాజరాజేశ్వరి సేవాసమితి కామారెడ్డి, భక్తుల సమక్షంలో హుండీ ఆదాయాన్ని లెక్కించామన్నారు. ఆదాయాన్ని దేవాదయ శాఖ బ్యాంక్ ఖాతాలో జమ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, మాజీ, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ చారి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చెల్ల మల్లేశం, గ్రామ పెద్దలు అంజయ్య, ఆలయ సిబ్బంది రాజు, అశోక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

14న మెదక్‌లో మెగా లోక్ అదాలత్



నవతెలంగాణ-మెదక్

మెదక్ పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో ఈ నెల 14వ తేదిన మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయమూర్తి పి.లక్ష్మీ శారద తెలిపారు. సివిల్, క్రిమినల్, భార్యాభర్తల కేసులు, కుటుంబ తగాదాలు , రోడ్డు ప్రమాదాలు, బ్యాంకు, ఫైనాన్స్, చిట్‌ఫండ్ తదితర కేసులలో ఉన్న వారు హాజరుకావాలని సూచించారు. కక్షిదారులు మాట్లాడి చర్చించుకున్న తర్వాత రాజీ పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజీ పడకుండా సమయం, డబ్బు వృధా చేసుకోవద్దని న్యాయమూర్తి పి.లక్ష్మీ శారద కక్షిదారులకు సూచించారు.

ఎస్ఎస్‌ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-వెల్దుర్తి

ఎన్నో ఏళ్లుగా వెట్టి చాకిరికి గురవుతూ విద్యావ్యవస్థను ప్రత్యేకంగా పరోక్షంగా ఎంతగానో ప్రభావితం చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎస్టీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికల వెంకటేశం కోరారు. ఈ మేరకు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్, పొన్నం ప్రభాకర్‌లకు వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఎస్ఎస్‌సిఎ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి వారిని క్రమబద్ధీకరించాలని, అప్పటి వరకు తక్షణమే పేస్కేలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిటియు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సంకినేని మధుసూదన్ రావు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్, ఎస్ఎస్సి రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి, రాష్ట్ర కోశాధికారి దుర్గం శ్రీనివాస్, రాష్ట్ర డిపిఓ వ్యవస్థాపక అధ్యక్షులు మొగిలి పలం శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా టీఎస్ ఎస్‌యుఎస్ అధ్యక్షులు గుండా రాజిరెడ్డి పాల్గొన్నారు.



స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న యువత

- అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్న ఆశావహులు.!!

నవతెలంగాణ-మెదక్

అన్నగారు నమస్తే......నువ్వే సర్పంచ్ ... రాత్రికి దావత్ కావాలి. కచ్చితంగా నిన్ను గెలిపిస్తాం..... అంటూ గ్రామాల్లో యువత ఆర్థికంగా కొద్దిగా ఉన్న వారిని పొగడ్తలతో ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారు. ఫలితంగా అభ్యర్థులు ఖర్చుకు వెనకాడడం లేదు. నిత్యం గ్రామాలలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఎన్నికల సమీపిస్తున్న కొలది ఆశల పల్లకిలో అభ్యర్థులు ఊరేగుతున్నారు. సంక్రాంతి లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఇప్పటికే ఉన్నతాధికారులు కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు

సమగ్ర సర్వే నివేదిక రాగానే దాని ఆధారంగా ఓటర్ల జాబితాను కూడా రూపొందించి రిజర్వేషన్ల ప్రకటనకు సిద్ధం కావాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు వచ్చాయని తెలుస్తోంది. ఈ మేరకు క్షేత్రస్థాయిలో జాబితా తయారీకి శిక్షణ అందించేందుకు జిల్లాల నుంచి డాటా ఎంట్రీ ఆపరేటర్లను (మాస్టర్ ట్రైనర్లు)గా ఎంపిక చేసి హైదరాబాద్‌కు పంపించాలని ఎస్ఈసీ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో బీసీ గణన పూర్తయ్యాకే ఎన్నికలు నిర్వహిస్తారన్న కోణంలో ఆలోచించి మరో రెండు నెలల పాటు ఎలక్షన్స్ ఉండవనే అభిప్రాయంతో ఉన్న ఆశావహుల్లో కదలిక తీసుకువచ్చింది. దీంతో పల్లెల్లో రాజకీయం వేడెక్కింది. ఎన్నికల సందడి షురూ అయ్యింది. పోటీకి సై అంటున్న ఆశావహుల్లో సర్కారు నిర్ణయం ఆనందం కలిగిస్తుండగా.. పోటీ చేయాలనుకునే నేతలు తమ మద్దతుదారులతో సమాలోచనలు ప్రారంభించారు.

ఆసక్తి కనబరుస్తున్న యువత

సర్పంచుల పదవీకాలం పూర్తయి సంవత్సరం కావస్తుండగా ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీ కాలం కూడా నాలుగు నెలల క్రితం ముగిసిన విషయం తెలిసిందే. అయితే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండడంతో ఆశావహులు ప్రజలను ఇప్పటి నుంచే మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు. గతంలో ఉన్న రిజర్వేషన్ మారితే ఎవరు పోటీ చేయాలని? మారక పోతే ఎవరు బరిలో ఉంటారు? అనే విషయాల పై గ్రామాల్లో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఈ సారి ఎన్నికల్లో పోటీ చాలా రసవత్తరంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన తాజా, మాజీలు, కొత్త వ్యక్తులు సర్పంచ్, ఎంపీటీసీల కొరకు పోటీ చేసేందుకు నిమగ్నమై ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ

ఒక్కొక్క పార్టీ నుండి ముగ్గురు లేదా నలుగురు పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఎన్నికల్లో అయ్యే ఖర్చును సైతం ఇప్పటికే సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో అధికార పార్టీకి చెందిన ఆశావహులు ఎంత ఖర్చుకైనా వెనకడుగు వేసేది లేదని చెబుతున్నారు. గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలతో పాటు ఆరు గ్యారంటీల పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. మరోపక్క బీఆర్ఎస్ సైతం ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని పంచాయతీల్లో గెలవాలని ప్రయత్నిస్తోంది.

పెరగనున్న బీసీ రిజర్వేషన్లు

స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా బీసీ జనాభాకనుగుణంగా రిజర్వేషన్లను పెంచడం కోసం సమగ్ర సర్వే చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో బీసీ రిజర్వేషన్లు పెరిగే అవకాశాలున్నాయి. ప్రస్తుతం రిజర్వేషన్లు పరిశీలిస్తే పదిహేను శాతం ఎస్సీలకు, ఆరు శాతం ఎస్టీలకు, 24 శాతం బీసీలకు అమలవుతున్నాయి. ఇక కులాల వారీగా తమకు అధికంగా ఓట్లు ఉన్నందున తమకే అవకాశం ఇవ్వాలని కొందరు, పార్టీలో ఎన్నో ఏళ్లుగా ఎంతో కష్టపడి పనిచేసి ఎమ్మెల్యే ఎన్నికల్లో విజయం కోసం కృషి చేశామని మరి కొందరు ఆయా నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేల వద్ద ఆశావహులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ బరిలో ఉండేందుకు ప్రయత్నాలు చేస్తుండడం గమనార్హం.



సమగ్ర సర్వే ఆధారంగా ఓటర్ల జాబితా

రాష్ట్రంలో ఇటీవల సమగ్ర సర్వే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఓటరు జాబితాను తయారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు సైతం జారీ చేసినట్లుగా తెలుస్తోంది. ఇదే జరిగితే ఇప్పుడున్న రిజర్వేషన్లు మారే అవకాశాలు ఉన్నాయి. ఈ నెలాఖరు లోగా గ్రామ, వార్డుల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. రిజర్వేషన్లకు సంబంధించిన ప్రక్రియ సైతం ఆ లోపు చేపట్టాలని సూచించారు. ఓటర్ల జాబితా ఆధారంగా గ్రామాల్లో ఓటరు జాబితాలను ప్రకటించి వార్డుల వారీగా సిద్ధం చేయనున్నారు. పంచాయతీ ఓటర్లు 650 లోపు ఉన్నట్లయితే ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయనున్నారు. 200 మందికి రెండు, 400 మందికి మూడు, 400 - 650 మందికి నాలుగు, 650కి మించితే మరో అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లుగా తెలుస్తోంది. కాగా గతంతో పోల్చితే వార్డు స్థానాల సంఖ్య సైతం పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

చర్చి అభివృద్ధికి నిధులు మంజూరు

- మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజొద్దిన్ మోల్ సాబ్

నవతెలంగాణ-మెదక్

మెదక్ పట్టణంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 100 సంవత్సరాల చరిత్ర కలిగిన మెదక్ చర్చి అభివృద్ధికి రూ.రూ.29,18,50,000లను రాష్ట్ర వ్రప్రభుత్వం మంజూరు చేసింది. నిధులు మంజూరు చేసేందుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులు జూపల్లి కృష్ణ రావు, కొండాసురేఖ, దామోదర్ రాజనర్సింలతో పాటు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకు పట్టణ ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజొద్దీన్ మోల్ సాబ్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గంలోని కోంటూర్ చెరువు, కోంటూరు గ్రామంలో గల జామ మస్జిద్‌కు ఏడుపాయల దేవస్థానంకు పోచారం వన్యప్రాణుల అభయారణ్యం అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. త్వరలోనే వీటన్నింటినీ అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నామన్నారు. గత పది సంవత్సరాల నుంచి మెదక్ అభివృద్ధిని బీఆర్ఎస్ పట్టించుకోలేదన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మెదక్‌ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల రవి, మంగ మోహన్ గౌడ్, అశోక్ రెడ్డి, కిషన్ గౌడ్, సలీం, ముజీబ్, జహంగీర్, సూఫీ, నాగిరెడ్డి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి బసవరాజు డిమాండ్

నవతెలంగాణ-మెదక్

మెదక్ అసెంబ్లి సెగ్మెంట్ పరిధిలో పనిచేస్తున్న మిషన్ భగీరథ, మంచినీటి సరఫరాలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి బసవరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా మెదక్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో పనిచేస్తున్న మిషన్ భగీరథ మంచినీటి సరఫరాలో పనిచేస్తున్న కార్మికులకు సెప్టెంబర్ నుంచి నవంబర్ వరకు మూడు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రతిసారి ఎప్పుడూ కూడా వేతనాలు రాఘవ కన్స్ట్రక్షన్ యాజమాన్యం పెండింగ్‌లో ఉంచడం జరుగుతుందన్నారు. ఈ సంస్థకు నిర్వహణ బిల్లులు చెల్లించే అధికారం కలిగిన ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు మాత్రం తమకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఏజెన్సీ వారు కార్మికుల వేతనాలు చెల్లించేలా పర్యవేక్షణ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు వేతనాలు చెల్లించక పోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన జీవో నెంబర్ 11 ప్రకారం రాఘవ కన్స్ట్రక్షన్ యాజమాన్యం మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనాలు, పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలు మిగిల్చుకుం టుందన్నారన్నారు. ఈ సమస్యలపై గతంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వద్ద జాయింట్ మీటింగ్ సుమారు సంవత్సరం పాటు కొనసాగాయన్నారు. ప్రస్తుతం వెరిఫికేషన్ కోసం రాశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని రాఘవ కన్స్ట్రక్షన్ ఏజెన్సీ నుంచి మిషన్ భగీరథ కార్మికులకు పెండింగ్ వేతనాలు, నెలనెలా కనీస వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షులు ఎ.మల్లేశం, మిషన్ భగీరథ కార్మికులు పాల్గొన్నారు.

గ్రూప్ 2 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి





నవతెలంగాణ మెదక్

గ్రూప్ 2 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద 200 మీటర్ల దూరం వరకు జిరాక్స్, స్టేషనరీ, చిల్లర దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు. గ్రూప్ 2 పరీక్షల సందర్భంగా ఈ నెల 15, 16 తేదిలలో పరీక్ష కేంద్రాల సమీపంలో మైకులతో ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదన్నారు. జిల్లాలో 200 మంది పోలీస్ అధికారులతోభద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలు వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకమైన నిఘాను ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

వ్యాయామ ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలి

- అదనపు కలెక్టర్ నగేష్

నవతెలంగాణ-మెదక్

జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడానికి వ్యాయామ ఉపాధ్యాయులు అందరూ సమన్వయంతో వ్యవహరించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులకు అందరికీ సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. జిల్లాలోని అన్ని పాఠశాల్లో నుంచి వ్యాయామ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన హాజరై జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈనెల 17న ప్రారంభించే జిల్లా స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలను ఉద్దేశించి కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. అంతే కాకుండా క్రీడాకారులకు మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాటు చేయాలని సూచించారు. క్రీడాకారులందరూ ఈ నెల 17 తేదీన ఉదయం 8:00 గంటలకల్లా హాజరయ్యే విధంగా చూడాలని అన్ని మండలాల ఎంపీడీవోలను ఆదేశించారు. వ్యాయామ ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణానికి ఉదయం 7:00 గంటలకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి నాగరాజు, పిడిలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



వరికొయ్యలకు నిప్పు భూసారానికి ముప్పు

- నేలలో ఉండే పోషక పదార్థాలు నాశనం
- పంటలకు మంచిది కాదంటున్న వ్యవసాయాధికారులు
- సారం పెంపుతో వ్యవసాయం లాభసాటి

నవతెలంగాణ-పాపన్నపేట

ఇదివరకు మాగానిలో సాగు చేసిన వరి పంటను కూలీలతో కోయించి నూర్పిడి చేసేవారు. ఎండు గడ్డిని పశువుల మేత నిమిత్తం వాములు చేసి కళ్లల్లో భ ద్రంగా నిలువ ఉంచేవారు. యాంత్రిక వ్యవసాయం ఊపందుకోవడంతో రైతుల వద్ద పశువుల జాడలేదు. ఫలితంగా ఎండు గడ్డితో అంతగా అవసరం లేక యంత్రాలతో నూర్పిడి చేస్తున్నారు. తద్వారా వచ్చే గడ్డితో ప్రయోజనం లేదని పొలంలోనే కాల్చి వేస్తున్నారు. అన్నదాతలు చేసే ఇలాంటి తప్పిదాలతో భూసారానికి పెనుముప్పు ఉందని వ్యవసాయాధికారులు హెచ్చరిస్తున్నారు. భూమిలో సారం ఉంటేనే పంటలు సమృద్ధిగా పండుతాయి. సారాన్ని పెంపొందించేందుకు రైతులు ప్రతి ఏటా వేలల్లో ఖర్చు చేస్తున్నారు. పంట చేతికి వచ్చాక కొందరు రైతులు అవ గాహన లేక వరి మొదళ్లను (కొయ్యకాళ్లు) కాల్చి వేస్తున్నారు. దీంతో పొలంలో భూసారాన్ని చేజేతులా క్షీణింప చేసుకుంటున్నారు. వరి కొయ్య కాళ్లను కాల్చడం వల్ల పంటల దిగుబడిపై ప్రభావం ఏర్పడుతుంది. ఆశించిన స్థాయిలో దిగుబడి రాక తీవ్రంగా నష్టపోతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పించి భూసారాన్ని పెంచేలా చూడాలని రైతులు, స్థానికులు కోరుతున్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తాం

నాగమాధురి, మండల వ్యవసాయాధికారి, పాపన్నపేట

మెట్ట, మాగాని భూముల్లో ఎండు గడ్డిని దహనం చేయటం మంచిది కాదు. తద్వారా భూమి సారాన్ని కోల్పోతుంది. అవసరం లేనిగడ్డిని భూమిలోనే కలియదున్నితే సేంద్రియ ఎరువుగా మారి భూమికి అవసరమైన పోషకాలు అందిస్తుంది. వరి కొయ్యలను కాల్చ వద్దని రైతులకు అవగాహన కల్పిస్తాం.

గడ్డి దహనంతో ఏర్పడే నష్టాలు.

కొయ్యకాళ్లను దహనం చేయడం వల్ల భూమిలో ఉండే ఉపకారులు వేడికి నశిస్తాయి. భూమికి సేంద్రియ. పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. భూసారం దెబ్బతినడమే కాకుండా వాతావరణ కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యానికి హాని ఏర్పడుతుంది. భూమిలో పంటలకు అవసరమైన ఖనిజాలు దెబ్బతింటాయి.

ఇలా చేస్తే పంటలకు మంచిది..

పంటల సాగులో వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు. పంటల అవశేషాలు భూమిలో మురగపెట్టి దుక్కిలో కలిపి దున్నడం ద్వారా ప్రయోజనాలు ఉంటాయి. వరిగడ్డి కొన్ని రోజులపాటు భూమిలో మురిగితే సేంద్రీయ కర్బనం పెరిగి తదుపరి పంటలకు మేలు చేకూరుతుంది. వరి పొలాల్లో యూరియా, ఫాస్ఫేట్, పొటాష్ వేసి కలిపి దుక్కి దున్నే సమయంలో చల్లితే వరిలో అవశేషాలు రెండు వారాల్లోనే మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయి.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని తాడ్దాన్ పల్లి చౌరస్తాలోని చాయ్ చేస్కా హెటల్ దగ్గర సీఎంఆర్ఎఫ్ చెక్కులు శుక్రవారం పంపిణీ చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు చౌటకూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ సుమారు 28 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా దశరథ మాట్లాడుతూ పేద ప్రజలకు అవసరాలను తీర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రామ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి,గ్రామ అధ్యక్షులు వర్కల రమేష్, జైపాల్ రెడ్డి,కోర్పోల్ గ్రామ అధ్యక్షులు సార సంజయ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలయ్య,మైనార్టీ సెల్ అధ్యక్షులు అబేద్, శంకర్, మహిపాల్ రెడ్డి, నాయకులు ఈశ్వర్ గౌడ్, గోవర్ధన్, పత్తి రాములు, భరత్ కుమార్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనరల్ స్టోర్‌ను ప్రారంభించిన నత్తి దశరథ



నవతెలంగాణ-చౌటకూర్

చౌటకూర్ మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామంలో ముక్తార్ కిరాణం, జనరల్ స్టోర్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ గారు శుక్రవారం ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పత్తి రాములు, మండల ఉపాధ్యక్షులు రామ గౌడ్,గ్రామ అధ్యక్షులు వర్కల రమేష్,సిడిఆర్ మండల అధ్యక్షుడు భరత్ కుమార్, సీనియర్ నాయకులు ఈశ్వర్ గౌడ్,గోవర్ధన్,మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అబేద్, కోర్పోల్ గ్రామ అధ్యక్షులు సంజయ్ కుమార్, సుల్తాన్ పూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు దేవయ్య, శ్రీనివాస రెడ్డి,చంటి రమేష్,లింగంపల్లి ప్రభాకర్ రెడ్డి,వెండి కోల్ మల్లారెడ్డి, శివకుమార్, మాజీ ఎంపీటీసీ చెక్రియల్ పాండు,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా,ప్రధాన కార్యదర్శి రాంచంద్రా రెడ్డి, గ్రామ పెద్దలు మల్లారెడ్డి, మండలంలోని కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
సిద్దిపేట
శనివారం | 14 డిసెంబర్ 2024 | www.navatelangana.com

సీఎం కప్ జిల్లా క్రీడల ప్రాంగణం పరిశీలన

- అదనపు కలెక్టర్



నవతెలంగాణ-సిద్ధిపేట

ఈ నెల 17, 18, 19 తేదీల్లో సిద్ధిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్, స్పోర్ట్స్ స్టేడియంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల జిల్లా స్థాయి పోటీలతో పాటు, జిల్లా ఫుట్ బాల్, హ్యాండ్ బాల్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, స్విమ్మింగ్, యోగ,తదితర క్రీడాల సెలక్షన్స్ నిర్వహించనుండడంతో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ క్రీడలు జరుగనున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్‌ను సంభంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. క్రీడల నిర్వహణకు సంభంధిత శాఖల ద్వారా చేస్తున్న ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కప్పు క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖలకు నిర్దేశించిన విధులను సమన్వయముతో నిర్వహించలన్నారు. ఒకరోజు ముందుగానే క్రీడాప్రాంగణంలో తయారీ, త్రాగునీరు, మరుగుదొడ్ల ,భోజన, వసతి, మెడికల్ క్యాంపు, బందోబస్తు తదితర ఏర్పాట్లనుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట ఆర్డీఓ సదానందం, డీఆర్డీఓ, జిల్లా క్రీడల అధికారి జయదేవ్ ఆర్యా, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఐఅండ్‌పీఆర్ డిప్యూటీ ఇఇ భూపాల్ రెడ్డి, క్రీడాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులా... ఉగ్రవాదులా...

- రైతుల పట్ల నిర్లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం



నవతెలంగాణ-సిద్ధిపేట

రైతులా..ఉగ్రవాదులా.. రైతుల చేతులకు బేడీ లేసి తీసుకెళ్లడం ఎంతవరకు న్యాయమని, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని రైతు బంధు మాజీ జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నరేందర్ రెడ్డి, ఆత్మ కమిటీ మాజీ ప్రభాకర్ వర్మలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ రిమాండ్‌లో ఉన్న ఖైదీకి బేడీలు వేసి, అది కూడా అతనికి చాతినొప్పి ఉందని అడిగితే, వైద్యం కోసం తీసుకెళ్లే ఖైదీని బేడిలు వేసి తీసుకపోవడం దారుణమని అన్నారు. తన సొంత భూమి తనకు దక్కాలని పోరాటం చేస్తున్న గిరిజన రైతును ఈ రకంగా అవమానించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, జనార్ధన్, ఐలయ్య, నాగేందర్, కిష్టా రెడ్డి, లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొండ సురేఖను కలిసిన బుచ్చిరెడ్డి



నవతెలంగాణ-సిద్ధిపేట

దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసినట్లు కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడు తూ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా నియామకం అయిన సందర్భంగా మర్యా దపూర్వకంగా కలిసి, దన్యవా దములు తెలియజేసినట్లు తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గ సమస్యలు గురుంచి వివరించడం జరిగిందని, సమస్యలపైన ఒక్క ప్రత్యేక సమావేశం ఏర్పాటుకు సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని, మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్ధిపేట జిల్లాలో చోటుచేసుకుంది. మండలంలో చెప్యాల గ్రామానికి చెందిన గొల్ల స్వామి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కూలి పని దొరక్కపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారడంతో అప్పులు చేయడం జరిగిందని, చేసిన అప్పులు తీర్చే మార్గం లేక తీవ్ర మనస్థాపానికి గురైన స్వామి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టు వెల్లడించారు. గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు తెలియజేయడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య కూతురు ఉన్నారు.

27వ వార్డ్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే



నవతెలంగాణ-సిద్ధిపేట

పట్టణంలోని 27వ వార్డ్ లోని సాయివిద్యా నగర్‌లో వార్డ్ అధికారి ఖలీల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలీముద్దిన్, దాస అంజలి, శిరీషల నేతృత్వంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కలిముద్దీన్ మాట్లాడుతూ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే జోరుగా కొనసాగుతోందని, మున్సిపల్ అధికారులు, వార్డ్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్తి వివరాలు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు మున్సిపల్ అధికారులకు వివరాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజనరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్లకు దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-చేర్యాల

క్రిస్మస్ పండుగ సందర్భంగా చేర్యాల పట్టణ కేంద్రంలోని ఇండియా మిషన్ కాంపౌండ్‌లో సంఘ సేవకులు బ్రదర్ అందె విజయ్ కుమార్ ఆధ్వర్యం లో శుక్రవారం ముందస్తు క్రిస్మస్ వేడు కలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా సుమారు 20 గ్రామాల నుంచి వచ్చిన 40 మంది పాస్టర్లకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం విందు ఏర్పాటు చేసినట్లు విజయ్ కుమార్ తెలిపారు.

కేజీబీవీలో పాఠ్యాంశాలు బోధిస్తున్న ఎంఈఓ

- సమ్మె బాటలో సమగ్ర శిక్షా ఉద్యోగులు



నవతెలంగాణ-నంగునూరు

కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని తదితర డిమాండ్‌లతో సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెబాట పట్టారు. దీంతో నంగునూరు మండలం నర్మెట కేజీబీ వీలో విద్యార్థులకు బోధన అంతంత మాత్రంగానే కొనసాగుతోంది. నంగునూరు మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి శుక్రవారం విద్యార్థులకు వివిధ పాఠ్యాంశాలను బోధించారు. విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

పౌల్ట్రీ షెడ్ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని వెంకటా పూర్ గ్రామంలో ఈజీఎస్ పను ల్లో భాగంగా శుక్రవారం పౌల్ట్రీ షెడ్ పనులకు గ్రామ ప్రత్యేక అధికారి, ఈజీఎస్ ఇంచార్జి ఏపీఓ ప్రభాకర్ రావు శంకుస్థా పన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆ గ్రామానికి రూ.3 లక్షల విలువ చేసే పౌల్ట్రీ షెడ్ మంజూరైందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ మజహర్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, లబ్దిదారులు, కూలీలు పాల్గొన్నారు.

17న ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

- గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి మహేష్



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

పంచాయతీ కార్మికుల 17న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి మహేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 17న తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్‌కు మండలంలోని గ్రామ పంచాయతీ సిబ్బంది వెళ్లడానికి అనుమతి కోరుతూ నారాయణరావుపేట ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీరాములు, ఎంపీఓ శ్రీనివాసరావులకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత నాలుగు నుంచి ఐదు నెలల వేతనాలు లేకుండా పస్తులుండి పనులు చేస్తు, అప్పుల పాలవుతున్నారన్నారు. ఈ ప్రభుత్వనికి వేతనాల బకాయిపై ఉన్నతాధికారులకు అనేకమార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రభుత్వ పాలకులు పంచాయితీ సిబ్బంది పట్ల వివక్షత చూపుతున్నారని, గ్రామాల్లో ప్రజల ఆరోగ్యాల సౌకర్యాల కోసం పనిచేస్తున్నామన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయమని 51 జీవో సవరించాలని, రాష్ట్రంలో బకాయిపడిన వేతనాలను చెల్లిస్తూ ప్రత్యేక గ్రాంట్‌ను కేటాయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కారోబార్ బిల్ కలెక్టర్‌లకు ప్రత్యేక స్టేటస్, ఇన్సూరెన్స్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫి ట్స్ రూ.5లక్షలు చెల్లించాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 17న చలో హైదరాబాద్ కార్యక్రమం ఇందిరా పార్కులో నిర్వహిస్తున్నామని రాష్ట్రంలో ని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు, కారోబార్ బిల్ కలెక్టర్, స్లీపర్ పంప్ ఆపరేటర్ ఎలక్ట్రీషన్ అటెండర్, తదితరులందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో రాజలింగం, మల్లయ్య, నర్సయ్య, బుదవ్వ పాల్గొన్నారు.

డ్రగ్స్ కల్చర్ మనదేశంలో మహమ్మారిగా విస్తరిస్తుంది

- డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-మిరుదొడ్డి

విదేశాల్లో ఉండే డ్రగ్స్ కల్చర్ నేడు మన దేశంలో మహమ్మారిలా విస్తరిస్తుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ రహిత సమాజంలో యువత భాగస్వాములై అరికట్టాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్‌కు యువత బానిసైతే దేశ భవిష్యత్తు చిన్నాభిన్నం అవుతుందన్నారు. మండలంలోని ధర్మారం గ్రామంలో యాంటీ డ్రగ్స్ యూత్ ఫోర్స్ ఆర్గనైజర్ తోట కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొత్త, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్యతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. గ్రామానికి చెందిన యువత 2కే రన్ లో పాల్గొని, డ్రగ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం యాంటీ డ్రగ్స్ యూత్ ఫోర్స్ సభ్యులు ధర్మారం గ్రామంలో టు కే రన్ నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. పార్టీలకు అతీతంగా నాయకులతో పాటు యువత 2కె రన్ లో పాల్గొనడం హర్షించదగ్గ విషయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డ్రగ్స్ కు యువత బానిసలు కావడం బాధాకరమన్నారు. మహమ్మారిని తరిమికొట్టేందుకు యువత నడుం బిగించాలన్నారు. డ్రగ్స్ కు బానిసలు కాకుండా యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మద్దెల రాజేశం, తోట అంజిరెడ్డి, మొగుళ్ళ మల్లేశం, దుర్గారెడ్డి, తుమ్మల బాలరాజు, పోలీస్ రాజులు, కుమార్ హైమద్, పార్టీలకు చెందిన నాయకులు పలువురు పాల్గొన్నారు.

ఆలోచన విధానమే..జీవితాశయం

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
- ఓటమి వేనుకే..గెలుపుంటుందని హితవు
- క్రీడలు స్నేహిన్ని పెంపోదిస్తాయని సూచన
- విజేతలకు సీఎం కప్ బహుమతుల అందజేత



నవతెలంగాణ-బెజ్జంకి

ఏ రంగంలో స్థిరపడాలని విద్యార్థి దశలో ఆలోచన చేసే విధానమే..జీవితాశయమవుతుందని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడల బహుమతుల ప్రధానోత్సవానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు స్నేహాన్ని పెంపోదిస్తాయని, ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేకంగా క్రీడల సమయాన్ని కేటాయించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం సీఎం కప్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రశంస పత్రాలు, మెడల్స్, షీల్డులు అందజేశారు. ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ ప్రవీన్, వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కీస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పులి సంతోష్, పీఆర్ ఏఈ సమ్మయ్య, పంచాయితీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి, నాయకులు అక్కరవేణి పోచయ్య, శానగొండ శరత్, విద్యార్థులు హాజరయ్యారు

విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-మద్దూరు

విద్యారంగ సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి కిష్టయ్య బాకీ చంద్రభానులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని రేబర్తి పాఠశాలలో డేమోక్రటిక్ టీచర్స్ ఫేడరేషన్ (డీటీఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లా డుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరి ష్కరించాలని ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, 317 జీవోను పూర్తిగా సమీక్షించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు మండల బాధ్యులు డి.రాములు, బి.నర్సింహులు, జె.మ ల్లేశం, సంపత్, రాజశేఖర్, శిరీష, కవిత, పాల్గొన్నారు.

పీపుల్స్ కాన్ఫరెన్స్ మహాసభను విజయవంతం చేయండి

- అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అస శ్రీరాములు

నవతెలంగాణ-రాయపోల్

గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ సామాజిక, ఆర్థిక, రాజకీయ నేపథ్యంలో రచించిన పుస్తకాల ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలని అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆశ శ్రీరాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధిపేట విపంచి కళానిలయంలో డిసెంబర్ 15న ఉదయం 10:30 గంటలకు గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీపుల్స్ కాన్ఫరెన్స్ లో పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. గద్దర్ రచించిన తరగని గని గద్దర్, పాటకు జీవకణం గద్దర్, లస్కర్, అండర్ గ్రౌండ్ నాలుగు పుస్తకాలను ప్రజల సమక్షంలో గద్దర్ సాహిత్యాన్ని విడుదల చేయనున్నారు. సిద్ధిపేట జిల్లా వ్యాప్తంగా గద్దర్ అభిమానులు, దళిత బహుజన, ప్రజా సంఘాల నాయకులు, కవులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

పూర్తి పరిహారం చెల్లించాలని రైతుల ఆందోళన



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని అవుసులోని పల్లి, రామక్క పేట, నగరం తాండ, గ్రామాలకు చెందిన రైతులు తమకు పూర్తి పరిహారాన్ని చెల్లించాలని పరిశ్రమ నిర్మాణ పనుల వద్ద ఆందోళనకు దిగారు. వారికి మద్దతుగా మాజీ ఎఫ్డీసీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి టీజీఐఐసీ ద్వార భూములను సేకరించారు. భూమి కోల్పోయిన వారికి కొంతమందికి పరిహారం అందగా మరికొంతమందికి పూర్తి స్థాయిలో పరిహారం అందలేదు. పరిహారం అందని రైతులకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో కాంగ్రెస్ నాయకులు తమ ప్రభుత్వం వస్తే ఎకరాకు రూ.50 లక్షల పరిహారం, ఇంటి స్థలం ఇస్తామని అన్నారని, ఇప్పుడు రైతులను పట్టించుకోవడం లేదని అన్నారు. భూమికి కోల్పోయిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

17న జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు



నవతెలంగాణ-సిద్ధిపేట

రాష్ట్ర స్థాయి 50వ జూనియర్ కబడ్డీ పోటీలు జనగాం జిల్లాలో ఈ నెల 27 నుంచి 30 వరకు జరిగే పోటీలకు సిద్ధిపేట జిల్లా కబడ్డీ జట్టు ఈ నెల 17న సిద్ధిపేటలోని మిని స్టేడియం గ్రౌండ్‌లో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్‌సీ సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివకుమార్‌లు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఈ ఎంపికల్లో పాల్గొనే ఆసక్తి గల సిద్ధిపేట జిల్లా కబడ్డీ క్రిడాకారులు బాలురు 20ఏండ్లలోపు, 70కేజీల బరువు, బాలికలు 65కేజీల లోపు ఉండాలన్నారు. వారు ఆదార్ కార్డు, బోనాఫైడ్, పదో తరగతి మెమోతో హాజరుకావాలని తెలిపారు. పూర్తి వివరాలకు శ్రీకాంత్ 95508 47409, సంపత్ 99599 33472 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలకు 'నాగపురి'



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ బాలకల ఖోఖో పోటీల్లో నాగపురి ఉన్నత పాఠశాల విద్యార్థినీలు ప్రథమ స్థానంలో గెలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలికట్టె అయిలయ్య తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంపీడీవో మహబూబ్ అలీ సీఎం కప్‌ను విద్యార్థినిలకు అందజేశారని తెలిపారు. అనంతరం విద్యార్థినీలను ప్రధానోపాధ్యాయుని తోపాటు ఉపాధ్యాయ బృందం అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.నిరుపమా, టీ.మనోజ్ కుమార్, చిర్ర యాదగిరి, స్వర్ణకుమార్, పి.రాజేశ్వరి, ఎస్.కనకలింగం, ఫహిం సుల్తానా, ఎస్.స్వామి పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్



నవతెలంగాణ-సిద్ధిపేట

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా పట్టణంలో సాయి తేజస్లం సమైక్య పరిధిలోని మహేంద్ర మహిళా సంఘం ఈవెంట్ మేనేజ్మెంట్, డెకరేషన్ వర్క్స్ వ్యాపారమును మున్సిపల్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలందరూ కూడా మహిళా శక్తి పథకంలో భాగంగా బ్యాంకుల ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, ఈ సేవల ద్వారా మంచి గుర్తింపు పొందాలని, మహిళలు వ్యాపార అభివృద్ధిలో ముందుండాలని అన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నుంచి రూ.20 లక్షల మంజూరి పత్రాన్ని ఈవెంట్ మేనేజ్మెంట్, డెకరేషన్ దుకాణం నిర్వహిస్తున్న మహేంద్ర గ్రూపు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, టీఎంసీ సాయి కృష్ణ, సీఓ లు రమ్య, జ్యోతి, ఆర్పిలు, మహిళ గ్రూప్ సభ్యులు, పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకంపై కఠిన చర్యలు

ప్లాస్టిక్ వాడకంపై కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రంగదాంపల్లి వద్ద ఉన్నటు విమార్ట్‌లో శానిటరీ ఇన్స్పెక్టర్లతో కలిసి ఆకస్మికంగా కమిషనర్ తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పేపర్ ప్లేట్లు, గ్లాసులు ఉండటం గమనించి విమార్ట్ యాజమాన్యానికి రూ.20వేలు జరిమానా విధించారు. ఇకపై పట్టణంలో ప్లాస్టిక్ వాడకాలపై తనిఖీలు కొనసాగుతాయని కమిషనర్ అన్నారు. ఎవరైనా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నీ వాడినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధన ప్రకారం లైసెన్స్ ఫీజు వసూలు చేయాలని, కొలతలను తీసుకొని మరొకసారి పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ సతీష్, మాధవి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో చర్చించాలి

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి డీబీఎఫ్ వినతి



నవతెలంగాణ-మిరుదొడ్డి

కాంగ్రెస్ చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ, ఎస్టీ లకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని అసెంబ్లీలో చర్చించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ,ఎసి కమిషన్ చైర్మెన్ బక్కి వెంకడయ్యలకి దళిత బహుజన ఫ్రంట్ విన్నవించినది. డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్‌లు శుక్రవారం ధర్మారంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పి.శంకర్ మాట్లాడుతూ అధికారంలోకి రాగానె ఎన్నికల హామీలను విస్మరించినదన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో ప్రతి కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సాయం, ఎస్సీల రిజర్వేషన్‌లను 18 శాతం పెంచుతామని హామీని సైతం మరిచరన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ను మాల,మాదిగ ,ఉపకులాల కార్పొరేషన్ లుగా విభజిస్తామనె హామీ పట్టించుకొవడం లేదన్నారు. గతంలో ని పెండింగ్ సబ్సిడీలను విడుదల చేయడం లేదని తెలిపారు. అంబేద్కర్ విదేశీ విద్యానిధికి నిధులు ఇవ్వడం లేదని, దళితుల సంక్షేమం, అభివృద్ధి రక్షణలు సమగ్ర అభివృద్ధి పై అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలని కొరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని శంకర్ తెలిపారు. డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్, నాయకులు పీ.కిరణ్,ఆస యాదగిరి, ప్రభాకర్, ఉప్పలయ్య, కిషన్, మహెష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు నిర్మాణానికి సిమెంట్ బస్తాలు అందజేత

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలంలోని శివారు వెంకటపూర్ గ్రామానికి చెందిన చిగురుపల్లి బాబు ఇల్లును నూతనంగా నిర్మిస్తున్నాడు. భవన నిర్మాణానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ వారికి 40 బస్తాల సిమెంట్ ఇచ్చారు. ఈ సందర్భంగా తుమ్మల కనకయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తానని, ప్రజలందరికి అండగా ఉంటానన్నారు. ఇల్లు నిర్మాణం త్వరగా కావాలని సిమెంటు అందజేసిన తుమ్మల కనకయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పుట్ట సత్యనారాయణ, బచ్చలి జహంగీర్, కొరివి మాదారి, కొరివి చందు, గుర్రాల మహేందర్, రసాల ఎర్రయ్య, పుట్ట ప్రసాద్, గుర్రాల రాజు, గడ్డం శంకర్ గ్రామస్థులు తదితరులున్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరం

- మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరమని మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నరసయ్య తెలిపారు. శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 02వ 10 వ వార్డుల్లోని తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్స్ బొల్లిపల్లి బలమణి శ్రీనివాస్ రెడ్డి, రహీమ్ తో కలిసి చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ తడి చెత్త, పొడి చెత్త హానికరమైన చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. అలాగే ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త హానికరమైన చెత్త వాళ్ళ కలిగి ప్రయోజనాలను గురించి ప్రజలకు వివరించామన్నారు. అనంతరం పలువురికి సన్మానం చేశారు.

నాణ్యమైన ఆహారం అందించాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్



నవతెలంగాణ-అక్కన్నపేట

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశా లల్లో, సంక్షేమ హాస్టల్లలో విద్యా ర్థుల కు నాణ్యమైన ఆహారం అందించాలని, వంట చేసేటప్పుడు పరిశుభ్రత పాటించాలని ఏఐఎస్ఎఫ్ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ అన్నారు. శుక్రవారం మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు నిర్లక్ష్యంగా ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచినప్పటికి రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని జిల్లాల్లో ఇంకా మెనూ పాటించడం లేదని, విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల రఘు, అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే పల్లా

-మున్సిపల్ వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి
-విద్యార్థి ఏడాది ఫీజు చెల్లింపు



నవతెలంగాణ-చేర్యాల

పేద విద్యార్థులకు అండగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి నిలుస్తున్నారని చేర్యాల మున్సిపల్ వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన బక్క కనుకరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారని ఆయన కూతురు పల్లవి మండలకేంద్రంలోని ఓ ప్రయివేట్ పాఠశాలలో 3వ తరగతి చదువుతుందని ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఎమ్మెల్యే స్పందించి ఏడాదికి సంబంధించిన ఫీజును శుక్రవారం చెల్లించారని అన్నారు. విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే చేయూతనందిస్తూనే ఉన్నారని, బాధిత కుటుంబాలకు, అనాథ పిల్లల చదువుకు ఆర్థిక సాయం అందిస్తూ వారి కుటుంబాల్లో భరోసా నింపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వర్ రావు,బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గదరాజు చందు, నాయకులు జితేందర్ రెడ్డి, రాళ్లబండి చందు పాల్గొన్నారు.

జిల్లాలో గ్రూప్ 2 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

-జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

టీజీపీఎస్సీ నిబంధనల మేరకు ఈనెల 15, 16 తేదీల్లో జిల్లాలో గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేసినట్టు శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో పత్రికా ప్రకటన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి తెలిపారు. జిల్లాలో మొత్తం 13714 మంది అభ్యర్థులు గ్రూప్2 పరీక్షకు హాజరుకానున్నారని ఇందుకు సిద్దిపేట పట్టణంలో మొత్తం 37 పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు. పరీక్ష నిర్వహణకు 39 మంది డిపార్ట్మెంటల్ అధికారులు, 37 మంది చీఫ్ సూపరింటిండెంట్లు,04 గురు రూట్ అధికారులు, 12 మంది ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్లను, 576 మంది ఇన్విజిలెటర్లు,101 మంది బయో మెట్రిక్ ఇన్విజిలెటర్లను నియమించామన్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం అన్ని పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యాలు, ఆర్టీసీ బస్‌లను నడిపేందుకు చర్యలు, పరిక్షా కేంద్రాలకు 3 కిలోమీటర్ల లోపు 144 సెక్షన్ విధించడం, జిరాక్స్ కేంద్రాలను మూసివేయడం చేశామన్నారు.

19న జిల్లా స్థాయి సీఎం కప్ బాక్సింగ్ పోటీలు

నవతెలంగాణ-కొండపాక

సీఎం కప్ పోటీల్లో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా బాక్సింగ్ క్రీడా పోటీలను ఈ నెల 19న కొండపాక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు కృష్ణ, భాస్కర్ రెడ్డి తెలిపారు. సబ్ జూనియర్ బాలురు, బాలికలు, జూనియర్ బాలురు, బాలికలు , ఎలైట్ మెన్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని ఆసక్తి కలవారు. ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు జిరాక్స్ కాపీలను ఈనెల 19న కొండపాక బాలుడు ఉన్నత పాఠశాలలో సమర్పించాలని తెలిపారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థుల సహకారం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట వార్డులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న (2009-2010 బ్యాచ్) పూర్వ విద్యార్థులు కనికి రవి, రాజశేఖర్, ప్రసాద్, కార్తీక్‌లు కలిసి రూ.5 వేల విలువైన వాలీబాల్ క్రీడా సామాగ్రినిపాఠశాల హెచ్ఎం ఎండీ.సాదత్ అలీకి శుక్రవారం అందించారు. పాఠశాల విద్యార్థులు మండల, జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నందునా వారిని ప్రోత్సహించేందుకు తమవంతుగా ఈ సహకారం అందించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను హెచ్ఎం సాధత్ అలీ ,ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఉపాధ్యాయులు వెంకట కృష్ణమాచారి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, నరేష్, పద్మావతి, శైలజ, అశోక్, దినేష్, చంద్రశేఖర్ ఉన్నారు.

సీఎం కప్ పోటీల్లో కొండపాక విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో కొండపాక బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఖోఖోలో రెండో బహుమతి సాధించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

ఏసీఎఫ్ 50 వసంతాల సభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మిరుదొడ్డి

అరుణోదయసాంస్కృతిక సమాఖ్య (ఏసీఎఫ్) 50 వసంతల సభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనాల స్వామి, ప్రజా సంఘాల నాయకులు సూరంపల్లి మహేందర్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14న బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్ నుంచి వీఎస్‌టీ పంక్షన్ హాల్ వరకు ప్రజా కళల ప్రదర్శన, భహిరంగ సభ.15న ప్రతినిధులసభ జరుగుతుందన్నారు. దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా కళారంగంలో అరుణోదయ పోరాడుతూ అమరుల త్యాగాలను ఎత్తిపాడుతుందన్నారు. పెరిపోతున్న విష సంస్కృతిపై అనేక రూపాల్లో పోరాటలను రూపొందిచ్చుకునే పూర్వ కళాకారులు, బుద్ధిజీవులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో ఈ సభలకు హాజరై జయప్రదం చేయాలనీ పిలునిస్తున్నారు.

మాదిగల అభివృద్ధికి పోరాడుదాం..



నవతెలంగాణ-అక్కన్నపేట


రాష్ట్రవ్యాప్తంగా మాదిగలు ఎంతో వెనుకబడిపోయారని వారి అభివృద్ధికి ముందుండి పోరాడు తామని ఎమ్మార్పీఎస్ అక్కన్నపేట మండల అధ్యక్షుడు ముత్యాల శ్యామ్ మాదిగ అన్నారు. ఈ మధ్యకాలంలో ఎమ్మార్పీఎస్ కమిటీ ఏర్పాటు చేసుకున్న సందర్భంగా శుక్రవారం నూతన కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ అనంతరెడ్డి, ఎంపీడీవో జయరాంలను మర్యాదపూర్వకంగా కలిశారు. మాదిగలకు ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని త్వరగా అందేలా చూడాలని కోరారు. ఎస్సీలకు ఎక్కడ సమస్యలు ఉన్నా ముందుండి కొట్లాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లింగాల సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి జాల సురేష్ మాదిగ, సభ్యులు గంగారపు రాజేందర్, గంగారపు కొమురయ్య జన్నె రవీందర్, పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన

నవతెలంగాణ-నంగునూరు

మండలంలో అక్కెనపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి దశాబ్ద కాలంగా మోడల్ స్కూల్ టీచర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. తక్షణమే మోడల్ స్కూల్ వ్యవస్థను రాష్ట్ర విద్యా విధానంలోకి విలీనం చూసి ఉపాధ్యాయులకు 010 పద్దు క్రింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో ప్రిన్సిపల్ జానయ్య, ఎస్.శ్రీనివాస్, ఎ.రజిని, ఎ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దాచారం గ్రామంలో ఎంఎస్ఆర్ఈజీఎస్ నిధులు రూ.6 లక్షలు(వంటగది), రూ.5 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్థానిక కాంగ్రె స్ నాయకులతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ, నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కీస రత్నాకర్ రెడ్డి, సందీప్, బైర సంతోష్, అమరగొండ రాజు, పీఆర్ ఏఈ సమ్మయ్య, స్థానికులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో మైక్ సెట్ అపహరణ

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గుండారం గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో గురువారం రాత్రి మైక్ సెట్ అపహరణకు గురైనట్లు గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర రాజయ్య తెలిపారు. ఆలయంలో మైక్ సెట్ బాగాలు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు పోలీస్ స్టేషన్ యందు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు రాజయ్య తెలిపారు.

కాంగ్రెస్‌వి కక్షపూరిత రాజకీయాలు

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

కాంగ్రెస్‌వీ కక్షపూరిత రాజకీయాలని, తమది ప్రజా పాలన ప్రజా ప్రభుత్వమంటూ గొప్పలు చెప్పుకొంటూ నిర్బంధాలు, అక్రమ అరెస్టులతో సీఎం రేవంత్ రెడ్డి నియంతృత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. ఈ ఏడాది పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని, కాంగ్రెస్ సర్కార్ అన్నింటా అట్టర్ ప్లాప్ అయిందని ఎద్దేవా చేశారు. శుక్రవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.26 లక్షల విలువ గల 116 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అంతకుముందు టీజీఎస్ డబ్ల్యూ రెసిడెన్షియల్ స్కూల్‌ను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించి వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు .అనంతరం వంటగదిని, వండిన ఆహార పదార్థాలను పరిశీలించి మాటాడారు. కాంగ్రెస్ సర్కార్ పేద విద్యార్థులు చదువుకునే సంక్షేమ హాస్టల్లను పట్టించుకో వడంలేదని, హాస్టల్లలో సరైన టాయిలెట్లు,డార్మెటరీ రూమ్లు, క్లాస్ రూమ్లు, కిచెన్ షెడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి హాస్టల్లలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట పీఏసీఎస్ చైర్మెన్ షేర్ల కైలాష్, కౌన్సిలర్లు, ప్రిన్సిపాల్ సుజాత, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

-టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా శాఖ డిమాండ్



నవతెలంగాణ-సిద్ధిపేట

రాష్ట్ర వ్యాప్తంగా 18 ఏండ్లుగా సర్వ శిక్షలో విధులు నిర్వహిస్తున్న వివిధ రకాల సిబ్బందికి సమాన వేతనం చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు జి తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు చిట్యాల విజేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద సర్వ శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని వారు సందర్శించి మాట్లాడుతూ సర్వ శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని, అన్ని రకాల సెలవులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్న ఉద్యోగుల స్థానంలో తాత్కాలిక సర్దుబాటు చేయడాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పొన్నమల్ల సత్య కృష్ణ పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

- మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్

నవతెలంగాణ-రాయపోల్

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని క్రీడల్లో గెలుపోటములు సహజమని మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్, ఎంపీడీవో బాలయ్య, ఎంఈవో సత్యనారాయణ రెడ్డి, తహసీల్దార్ దివ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడలు ముగింపుతో బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో వాలీబాల్ బాలుర, బాలికలలో మొదటి బహుమతి బేగంపేట, ద్వితీయ బహుమతి రాయపోల్, రాంసాగర్. కబడ్డీ బాలికల, బాలురలో మొదటి బహుమతి రామారం, కొత్తపల్లి, ద్వితీయ బహుమతి బేగంపేట, ఎల్కల్. ఖోఖో బాలికల,బాలురలో మొదటి బహుమతి ఎల్కల్, బేగంపేట, ద్వితీయ బహుమతి బేగంపేట, గొల్లపల్లి జట్లు నిలిచాయి. గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందన్నారు. చదువుతోపాటు విద్యార్థులను ఆటల్లో కూడా ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు పావని, గోవర్ధన్ రెడ్డి, అనీఫ్, రవి, టీఏలు రవి, సంతోష్, పంచాయతీ కార్యదర్శులు శివ కుమార్, పూర్ణాచందర్, వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



15న గద్దర్ ప్రజా మహాసభకు తరలిరండి

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



నవతెలంగాణ-మర్కుక్/మిరుదొడ్డి

ఈ నెల 15న సిద్దిపేట విపంచి కళా నిలయంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ ఫౌండేషన్ అధ్వర్యంలో ప్రజా మహసభలో ప్రజా యుద్ద నౌక గద్దరన్న రచించిన నాలుగు పుస్తకాలను అవిష్కరించనున్నటు డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, డీబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తెలిపారు. శుక్రవారం మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో శంకర్, మర్కుక్ మండలంలోని చేబర్తి, ఎర్రవల్లి గ్రామాల్లో గద్దర్ పుస్తాలకాల ఆవిష్కరణ సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహసభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహసభకు ముఖ్య అతిథి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, ప్రెస్ అకాడమి మాజీ చైర్మెన్ అల్లం నారాయణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ చైర్మెన్ నందిని సిధారెడ్డి, కవి, గాయకులు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారధి మాజీ చైర్మన్ రసమయి బాలకిషన్,గద్దర్ ఫౌండెషన్ వ్యవస్థాపక కార్యదర్శి, గద్దర్ కుమారుడు జి.వి.సూర్యకిరణ్ ,డీబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గోంటారని తెలిపారు. ఈ మహ సభ లో గద్దర్ రాసిన పుస్తకాలైన పాటల జీవకణం,తరగని ఘని,లష్కర్, అండర్ గ్రౌండ్ పుస్తకాలను అవిష్కరించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చేబర్తి, ఎర్రవల్లి గ్రామ సంఘ నాయకులు సంగ నవీన్, బోమ్మని కుమార్, నీరడి రాజు, వెంకమ్మ, బోమ్మని సత్తయ్య , చందు, పోచయ్య, మిరుదొడ్డి సంఘ నాయకులు తదితరులన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని కోరుతూ ఏకసభ్య కమిషనర్‌కు వినతి పత్రం అందించినట్లు వివిధ సంఘాల నాయకులు బయ్యారం ఇస్తారి, జవన్న ప్రసాద్‌లు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును ఆధారంగా రాష్ట్రాలకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అధికారం, రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కమిషన్ చైర్మెన్ షమీం అక్తర్ కార్యాలయంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే ఏర్పాటు చేయాలని అరుంధతి సంఘం, బీజేఆర్ సంక్షేమ సంఘం, మాదిగ యువసేన, జంభవ యూత్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొడిశెట్టి శ్రీనివాస్ మాదిగ, యాదగిరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

సేవారత్న జాతీయ అవార్డుకు కుంబాల రవీందర్ ఎంపిక

- హర్షం వ్యక్తం చేసిన టీసీఎఫ్ జిల్లా కమిటీ

నవతెలంగాణ-మిరుదొడ్డి

నేషనల్ సేవా రత్న జాతీయ అవార్డు (2024)కు తెలంగాణ కన్స్యూమర్ ఫోరం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కుంభాల రవీందర్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ ప్రకటించారు. అవార్డు సెలెక్షన్ కమిటి నేషనల్ చైర్మెన్ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వన పత్రాన్ని న్యూఢిల్లీలో ఈనెల 15 ఆదివారం అందజేయనున్నారు. ఈ సంధర్భంగా రాధాకృష్ణ మట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, రచయితలకు, కవులకు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందిస్తున్నందన్నారు. జిల్లాల్లో వినియోగదారుల ఫోరంకు సంబంధించిన అనేక కార్యక్రమాలు చేపట్టిన సందర్భంగానే ఈ అవార్డుకు ఎంపికవడం పట్ల చాలా సంతోషకరమని జిల్లా కన్స్యూమర్ ఫోరం పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

నారాయణలో మాస్టర్ ఓరేటర్ గ్రాండ్ ఫినాలే



నవతెలంగాణ-సిద్దిపేట

నారాయణ టెక్నో స్కూల్ సిద్దిపేటలో స్కూల్ జోనల్ స్థాయి మాస్టర్ ఒరేటర్ కాంపిటీషన్ ఫైనల్ పోటీలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు రెవెన్యూ కలెక్టర్ అబ్దుల్ హమీద్ హాజరై మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, క్రమశిక్షణతో అనుకున్నా లక్ష్యాన్ని చేరుకోవాలని, ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు ఉత్తేజాన్ని ఇస్తాయన్నారు. టూ టౌన్ సీఐ. బి.ఉపేందర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆలోచనలను దేశ అభివృద్ధికి పాటుపడాలని ఈ కార్యక్రమంలో మాట్లాడడం సంతోషంగా ఉందన్నారు. నారాయణ స్కూల్స్ చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలు అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జోన్‌లోని ఆరు పాఠశాలల నుంచి సుమారు 126 మంది విద్యార్థులు దేశంలోని వివిధ సంస్కృతులు, శాస్త్రీయ అంశాలపై తమ ఆలోచనలను ఆవిష్కరించారు. ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులను బహుమతులతో అభినం దించారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్స్ తెలంగాణ జి.ఎం గోపాల్‌రెడ్డి, డీజీఎం డి.వి. రమణారెడ్డి, ఏజీఎం చైతన్యరావు, ఆర్ఎన్‌డీ అనిల్, ఆర్ఐ సత్యంరావు, ప్రధా నోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, ప్రకాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామీణ యువతకు సీఎం కప్ క్రీడలు ఎంతో ఉపయోగం



నవతెలంగాణ-తొగుట

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం క్రీడా పోటీలు నిర్వహిస్తుందని మండల విద్యాధికారి నర్సయ్య తెలిపారు. గురువారం రాత్రి వరకు కొనసాగిన సీఎం కప్ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జట్టులకు బహుమతులను తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్‌లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం క్రీడా పోటీలు మూడు రోజుల పాటు కొనసాగాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడా పోటీల్లో ఖోఖోలో తొగుట, కబడ్డీ, వాలీబాల్ లో వెంకట్రావుపేట జట్టులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అశోక్ రాజ్, వ్యాయామ ఉపాధ్యాయులు మురళీధర్, భాస్కర్, కనకయ్య ఉన్నారు.

ప్రధానోపాధ్యాయులు శివలింగం సేవలు అభినందనీయం

- మండల విద్యాశాఖధికారి సత్యనారాయణ రెడ్డి

నవతెలంగాణ-రాయపోల్

మండలంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు శివలింగంకు పాఠశాలలో ఘన సన్మానం చేసి వీడ్కోలు సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ శివలింగం విద్యార్థులకు విద్యాబోధన చేసి ఎంతోమంది విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దారని, ఇప్పుడు ఉద్యోగ బదిలీలలో భాగంగా ఇక్కడి నుంచి బదిలీ కావడం చాలా బాధాకరమన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తూ పాఠశాలలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరుతున్నామన్నారు. శివలింగం పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలతో విడదీయలేని అనుబంధం ఉందన్నారు. నూతనంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు ప్రవీణ్‌కు స్వాగతం పలికారు. విద్యార్థులు బాగా చదువుకొని మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, తాజా మాజీ సర్పంచ్ స్వామి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్ పర్సన్ కవిత, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ పోటీల్లో మంజీరా ఫస్ట్



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కప్పు క్రీడోత్సవాలు భాగంగా గజ్వేల్ మంజీరా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారని కరస్పాండెడ్ అంబ దాసు, డైరెక్టర్ రజిత అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ క్రీడారం గంలో రాణిస్తున్న విద్యార్థులను అభినం దించారు. క్రీడా విభాగంలో విద్యార్థులు విద్యతోపాటు క్రీడలపై దృష్టి పెట్టినట్టు చెప్పారు. ఇందులో భాగంగానే క్రీడల్లో భాగంగా ఖోఖో పోటీల్లో ట్రోపీని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ డైరెక్టర్ ఐలయ్య, కరస్పాండెంట్ అంబదాస్, డైరెక్టర్ రజిత విద్యార్థులను అభినందించారు.

పరిపాలనలో రేవంత్, కేసీఆర్ ఓకే గూటి పక్షులు

- బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటరమణ



నవతెలంగాణ-గజ్వేల్

పరిపాలనలో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ఒకే గూటి పక్షులుగా ఉందని బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటరమణ అన్నారు. శుక్రవారం గజ్వేల్‌తో పాటు పలు మండలాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పులను కప్పిపుచ్చుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిని తొక్కుతుందని విమర్శించారు. గజ్వేల్ నియోజకవర్గం లో అనేక పెండింగ్ పనులు ఉన్నాయని వాటిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సాధించవలసిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడం వల్ల చాలా పనులు పెండింగ్లో ఉన్నాయని ఆయన అన్నారు. చాలా గ్రామాలకు రోడ్లు లేవని ఇంకా మట్టి రోడ్లపై ప్రయాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అశోక్ గౌడు, భాస్కర్, రాజు, అరవిందు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

- తొగుట సీఐ షేక్ లతీఫ్

నవతెలంగాణ-దౌల్తాబాద్

గ్రామాల్లో, దేవాలయాల్లో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలు నియంత్రించవచ్చని, నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందని తొగుట సీఐ షేక్ లతీఫ్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల అనాజిపూర్ పెద్దమ్మ దేవాలయం, దౌల్తాబాద్ మండల కేంద్రంలో రేణుక మాత ఎల్లమ్మ ఆలయంలో సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతకొద్ది రోజుల నుంచి సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా పలు దేవాలయాలలో దొంగతనాలు జరుగుతున్నాయని, ఆ దేవాలయాలలో, గ్రామాలలో సీసీ కెమెరాలు లేకపోవడంతో నిందితులను పట్టుకోవడం కష్టమవుతుందన్నారు. దౌల్తాబాద్ గౌడ సంఘం వారు ముందుకు వచ్చి ఎల్లమ్మ దేవాలయంలో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్, రాయపోల్ ఏఎస్ఐ దేవయ్య, అనాజీపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నీల స్వామి, ఉపాధ్యక్షులు కరుణాకర్, నాగరాజు గౌడ్, రామకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

నవతెలంగాణ-నర్సాపూర్

విద్యుత్ షాక్‌తో మహిళా మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి ఎర్రకుంట తండాలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నర్సాపూర్ మండల పరిధిలోని ఎర్రకుంట తండాకు చెందిన అలావత్ అనిత (27) గురువారం రాత్రి టీ పెట్టే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. భర్త శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు నర్సాపూర్ ఎస్సై శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌పై కన్నేసిన కాషాయం

- చైర్మెన్ అభ్యర్థి కోసం అన్వేషణ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ పీఠంపై కాషాయం కన్నేసింది. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ఓటింగ్ శాతం కొంతవరకు పుంజుకోవడంతో పార్టీ అధిష్టానం ఆ మున్సిపల్ స్థానంతో పాటు తూప్రాన్ మున్సిపల్ స్థానాన్ని కైవాసం చేసుకునేందుకు ఇప్పటినుండే చైర్మెన్ దక్కించుకోవాలంటే ఆర్థికపరమైన బలమైన నాయకులను అన్వేషిస్తుంది. ఇప్పటికే గజ్వేల్, తూప్రాన్ మున్సిపాలిటీలో ఇతర పార్టీల నాయకులతో చర్చించినట్లు తెలుస్తుంది. తటస్థంగా ఉన్న వ్యక్తులను పార్టీలోకి తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఇప్పుడిప్పుడే మెరుగు పడుతున్న కాషాయంలో చేరితే పరిస్థితి ఏమిటని వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ , బీ ఆర్ ఎస్ లు గజ్వేల్, తూప్రాన్ మున్సిపాలిటీలో బలంగా ఉన్నప్పటికీ లుకలుకలు ఉన్నాయి. వీటిని ఆసరా చేసుకొని కాషాయం నాయకులు ఈ పార్టీల నుండే తమ వైపు నాయకులు తీసుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గంలో బీజేపీ నాయకులు వెంకటరమణ గ్రామ గ్రామాన పర్యటనతో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కనిపిస్తుంది. వెంకటరమణ తో పాటు గురువారెడ్డి, నందన్ గౌడ్ తదితరులు నియోజకవర్గంలో పర్యటిస్తూ రానున్న ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని చూస్తున్నారు. అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్ష నేత కెసిఆర్ కు గట్టి పోటీగా ఉండాలని కాషాయం ప్రయత్నం చేస్తుంది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్, తూప్రాన్ మున్సిపాలిటీలను బీజేపీ వైపు తిప్పుకోనేలా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పార్టీ క్యాడర్ చర్చించుకుంటుంది. అంతేకాకుండా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ గజ్వేల్ నియోజకవర్గం లో స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెట్టాలని తరచుగా గజ్వేల్ నియోజకవర్గం కార్యకర్తలు, నాయకులతో టచ్‌లో ఉంటున్నారు.